Volume VII - Issue IV
Apr 2024

# విద్యార్థి వెలుగు

UESI
తెలంగాణ



## EMOTIONS - భావోద్వేగాలు

సంపాదకీయం

# ఆయన శక్తితో

జీవితంలో కొన్ని క్లిష్ట పరిస్థితులు మనలను ఒత్తిడికి మరియు ఆందోళనకు గురిచేస్తాయి. ముఖ్యంగా, సంబంధాలు, కళాశాలలు, పని ప్రాంతాలు, ఆరోగ్యం లేదా డబ్బు వంటి మన జీవితంలోని వివిధ రంగాల నుండి ఈ ఒత్తిళ్లు, సవాళ్లు రావచ్చు. పరిస్థితులు కష్టంగా ఉన్నప్పుడు, భయం, అనిశ్చితి కలగడం సహజం. కానీ ఈ సవాళ్లను ఎదుర్కోవడం మరియు అధిగమించడం జీవితంలో భాగమని గుర్తుంచుకోవాలి. ఈ ఒత్తిళ్లు, సవాళ్లను అధిగమించినప్పుడు, మనం బలమైన వ్యక్తులమవుతాం.

క్రైస్తవులైన మనం, ఆయన యందు విశ్వాస ముంచడం ద్వారా ఒత్తిళ్లు, సవాళ్లలో బలాన్ని, ఓదార్పును పొందుతాం. ఆయనే సమస్త విధములైన మానసిక ఒత్తిళ్ళ నుండి, ఉద్వేగాల నుండి కాపాడతాడు. యేసుప్రభు, మనం దు:ఖంలో ఉంటే మన దు:ఖంలో పాలుపంచుకుంటాడు. ఆయన శక్తిమంతుడు. ఆయన బాగుచేయలేని రోగం, సమస్య ఉండదు. గుర్తుంచుకోండి, సవాళ్లను ఎదుర్కోవడం జీవితంలో ఒక భాగం, కానీ యేసు మీద విశ్వాసం ఉంటే, మనం వాటిని ఆయన శక్తితో మరియు ధైర్యంతో అధిగమించగలుగుతాం.

నేడు ప్రపంచంలో, చాలా మంది వ్యక్తులు, ముఖ్యంగా విద్యార్థులు మానసిక, ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అటువంటి వారితో యేసు క్రీస్తు గురించి మాట్లాడడం, ప్రార్థన చేయడం, వారిని ఆదుకోవడం ద్వారా వారు శాంతి, సమాధానం, పరిష్కారం కనుగొనడంలో సహాయపడగలం. బందీలను విడిపించడానికి మరియు కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడానికి యేసుకు శక్తి ఉంది.

"నా పిల్లలు సత్యంలో నడుస్తున్నారని వినడం కంటే గొప్ప ఆనందం నాకు లేదు." (3 యోహాను 2-3) నిజానికి, మన చుట్టూ ఉన్న విద్యార్థులు సవాళ్లను అధిగమించి అన్ని అంశాలలో రాణించి సత్యమార్గంలో నడిచినప్పుడు మన ఆనందానికి అవధులు ఉండవు. ఎందుకంటే, ఒక వ్యక్తి ఎదుగుదలలో మానసిక, శారీరక మరియు ఆధ్యాత్మిక అంశాలు ఉంటాయి.

నేటి సమాజంలో యువత మానసిక సమస్యలతో సతమతమవుతూ తమను ప్రేమించని వ్యక్తులను చంపడం లేదా తామే చావడం, డ్రగ్స్‌కు అలవాటు పడిన స్టూడెంట్స్ మానసిక రుగ్మతలతో బాధపడటం వంటి కథనాలు సాధారణమైపోయాయి. ఇలాంటి సమాజంపై మనకు బాధ్యత ఉండాలి. ఈ విద్యార్థుల రక్షణ మరియు సంక్షేమం కోసం మనం ప్రార్థన చేయాలి. అలాంటి పరిస్థితుల నుండి వారిని బయటకు తీసుకురావడానికి కృషి చేయాలి.

"ప్రభువు ఆత్మ నామీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను చెరలోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకును నలిగినవారిని విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు" (లూకా 4:18-19).

– దాసరి రాజేష్,
స్టేట్ సెక్రటరీ

విద్యార్థి వెలుగు UESI తెలంగాణ
Volume VII - Issue IV, Apr 2024
A publication of the UESI Publication Trust, Telangana Branch

# విషయ సూచిక

MASTER YOUR EMOTIONS AND THRIVE 4
ఒత్తిడి, ఆందోళనలను అధిగమించాలి 7
జాన్ హస్ 13
మిషన్స్ ఇంచార్జ్ నుండి మిషనరీ స్టూడెంట్‌గా... 18
కన్వర్సేషనల్ ఇవాంజలిజం 20
ఓటెందుకు వేయాలి? 22
అర్ధరాత్రి చిరుతిళ్లు 25
DYNAMIC DYNASTY: WARANGAL 28
అదేంటోగానీ... నేనంతే! 29

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:
Mr. K. John Bhushanam, Hyderabad

Litt.Dept.Sec.: Mr.V Rajendra Prasad, Hyderabad

**Members:**
Mrs. P. Ruth Vinay, Rangareddy
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount Ph. 8985482388

Note:
This account is only for VV & Literature purchases

**THEMES:**

**May - VICTORIOUS LIVING**

**June - HUMILITY**

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## విజ్ఞప్తి

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు రక్షకుడు, ప్రభువునైన యేసుక్రీస్తు నామములో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రింది విషయాలు గమనించాలని కోరుతున్నాము.

1. అడ్రస్ మారినా, మ్యాగజైన్ రాకపోయినా, నూతన సబ్ స్క్రిప్షన్, రెన్యువల్ కొరకు ఆఫీస్ స్టాఫ్ బ్రదర్ డి.సాయి కుమార్ (7993397630) ను సంప్రదించగలరు.
2. విద్యార్థి వెలుగు పోస్టల్ అవాంతరాలు లేకుండునట్లు, అందరూ చదివి ఆత్మీయ మేలు పొందేటట్లు భారంగా ప్రార్థించండి, ప్రోత్సహించండి.

– విద్యార్థి వెలుగు ఎడిటోరియల్ బోర్డ్

## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)**

విద్యార్థులకు – రూ. 150/-

గ్రాడ్యుయేట్లకు – రూ. 300/-

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ – 10 సం॥రాలు)**

విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు – రూ. 2000/-

**సాఫ్ట్ కాపీ (లైఫ్ – 10 సం॥రాలు)**

ఓవర్సీస్‌కు మాత్రమే – రూ. 2000/-

**SCAN THE QR CODE TO SUBSCRIBE VIDYARTHI VELUGU MAGAZINE**



# MASTER YOUR EMOTIONS AND THRIVE

## God made us emotional beings

And God saw that it was 'good' (Gen 1:9). And the Lord 'regretted' that he had made man on earth, and it 'grieved' him to his heart (Gen 6:6). Yes, our God is a God of emotions. When God created man 'in His image', He created us as emotional beings. Hence, emotions are a gift from God. God gave us emotions so that we might experience enjoyment. But when sin entered, it altered the very purpose of the emotions. Instead of experiencing the fruit of emotions, by keeping the emotions in their right place, emotions began to control the human race, hence their ill consequences. 'So Cain was very angry' (Gen 4:5). 'Cain rose up against his brother and killed him' (Gen 4:8). Emotions began to control Cain and led to the dire consequences of killing his own brother, Abel. However, in redemption, we, as believers, are called to control the emotions, not to be controlled by the emotions. We are not to become captives of emotions, but called to manage them.

The Lord said to Cain, 'Why are you angry, and why has your face fallen? If you do well, will you not be accepted? And if you do not do well, sin is crouching at the door. Its desire is contrary to you, but you must rule over it. (Gen 4:7). This is the Lord's remedy to control the emotions by going to the cause of the emotions, and thereby address the real issue. The Bible speaks of emotions of different types: joy, happiness, guilt, anger, disappointment, fear, jealousy, etc. At times, emotions are based on truth, but sometimes they are grounded purely on imaginations. Emotions are good indicators of what happens in our minds.

## Mastering Emotions

James 1:20 says, "Human anger does not produce the righteousness that God desires." Here, anger is an emotion, but uncontrolled anger, which is human anger, does not fulfil God's purposes.

**Hannah's model:** When Hannah had no children, she underwent a lot of emotions: 'grieving', 'irritated', 'wept' and

‘would not eat’, ‘deeply distressed’, ‘wept bitterly’, ‘troubled in spirit’, ‘great anxiety and vexation’. These are recorded in 1 Sam1:5–16. By pouring all her emotions before the Lord, she found peace and her ‘face was no longer sad’ (1 Sam 1:18). Every believer is called to master his or her emotions. With a sin-tainted nature, we cannot master emotions by ourselves and live purposeful lives. But God has provided the remedy.

1. **Holy Spirit:** God has given us the Holy Spirit to reside in us and grant us power to control our emotions. The Bible tells us we are to be controlled by the Holy Spirit (Gal 5:16, Eph 5:18), not by our emotions.
2. **Jesus Christ:** Jesus Christ is the perfect model, who, in His human body, mastered emotions so well, and we can emulate His model.
   - When Jesus was with Mary and Martha, who were in grief, it is written that Jesus wept (Jn 11:35). By doing so, the emotion of Jesus was expressed so well that the family of Martha and Mary and others around them were so touched and comforted by His emotion.
   - On another occasion, when people discredited Jesus by saying that he was casting out demons by Beelzebul, the prince of demons (Lk 11:17), the natural response would be to get angry. But He handled anger by just giving an explanation.
   - At the time of trail of Jesus at Gethsemane, Jesus expected that His disciples would support Him in prayer. When they failed and were sleeping, the natural response would be to get upset and explode in irritation for their failure. But He handled this emotion of upset by simply exhorting to pray. By controlling momentary emotions, Jesus gained disciples for a lasting impact.
3. **Scriptures:** The Scriptures give us clear teachings on how to handle our emotions. We are commanded to search the scripture for the principles on how to handle each emotion. To quote a few,
   1. **Anger:** If someone hurts us, scripture says to forgive him a number of times (Lk 18:22). Then we can master anger.
   2. **Guilt:** If someone has violated God’s law, there will be guilt in his heart. But scripture assures that no one can continue in the grip of guilt. They can seek God’s forgiveness and get liberated from the emotion called guilt.
   3. **Fear:** Fear is an emotion when confronted by an unknown future or unmanageable situations. Scriptures direct us to focus on the greatness of God instead of the gravity of the situation; thereby, we can handle the emotion of fear (2 Chron 20:3).
   4. **Depression:** When we look at problems so big and our capacity to handle them so meagre, we get discouragement. When discouragement reaches its zenith, we get the emotion called depression. However, the scriptures exhort us that God is in control and that no situation is outside the power of God. When we focus on God, His power, and His sovereignty, we can handle the emotion called depression.
4. **Co-Believers:** Every believer is called to have relationships with other believers. No Christian is a lone Christian. The Bible provides ‘one another’ principles to enable us to celebrate positive emotions. We can also find solace, help, and comfort while going through the negative emotions.

## Transform the emotion into a need

Every emotion demands a need. Hence, whenever we face any emotion, especially

a negative emotion, we should first challenge that emotion. Don't believe everything you believe. Challenge what you believe. Find out the need behind such emotion. Find out whether that particular emotion is grounded in truth or imagination. Find out the action plan that suits such a need.

When we look to Jesus, search the scriptures, depend upon the Holy Spirit, and take advantage of fellowship, we will definitely master our emotions and live a life of happiness and purpose. May our Master help us to master our emotions.

**- P.Stanley Jones, Mancherial**

✦✦✦✦✦✦✦✦



ఎమోషన్స్

# ఒత్తిడి, ఆందోళనలను అధిగమించాలి



మట్టిలోని మాణిక్యాలను వెలికి తీయడంలో, మానవ మనుగడకు మార్గాలను సుగమం చేయడంలో, రహస్యాలను ఛేధించడంలో చదువు కీలక పాత్ర పోషించింది. మానవ స్వభావాన్ని, మానవత్వాన్ని అర్థం చేసుకునే మాధ్యమం. విజ్ఞతకు, విజ్ఞానానికి బాటలు వేసింది. విలువల ప్రాముఖ్యతను తెలియజేసింది, ఉన్నత స్థాయిలను అధిరోహింప జేసింది, అజ్ఞానాన్ని తొలగించింది, ఆధునికతకు అద్దం పట్టింది. అయినప్పటికీ, ఆధునిక ప్రపంచంలో అర్థం కాని ఆందోళనలలో మగ్గుతున్నారెందరో? ప్రపంచవ్యాప్తంగా, ప్రతిదినం అంచనాలు తారు మారయ్యేలా, వయసుతో నిమిత్తం లేకుండా ఒత్తిడి, ఆందోళన, భావోద్వేగాలకు బానిసై తనువు చాలించు కుంటున్నారెందరో?

### భారమైన చదువు

సంతోషాన్ని ఇవ్వాల్సిన 'చదువు' చాలామందికి భారంగా ఎందుకు మారింది? ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పెంచాల్సిన చదువు బదులుగా విచారం, నిరాశ, నిస్పృహయత ఛాయలను ఎందుకు పంచింది? అజ్ఞానాంధకారాన్ని పారద్రోలాల్సింది పోయి ఆధునిక మూర్ఖత్వాన్ని ఎలా విదిల్చింది?

### విద్యార్థుల ఆత్మహత్యలు విచారకరం

మానసిక ఒత్తిడిని తట్టుకోలేక ఐఐటీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం జరిగింది. సంగారెడ్డి శివారులోని కందిలో గల ఐఐటీ హైదరాబాద్‌లో తన రూమ్‌లోనే ఫ్యాన్‌కు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. తన మృతికి ఎవరూ కారణం కాదని, మానసిక ఒత్తిడి తట్టుకోలేకే చనిపోతున్నానని లేఖ రాసి ఈ ఘటనకు పాల్పడింది. ఒడిశాకు చెందిన మమైత నాయక్ (21) అనే విద్యార్థిని ఐఐటీ హైదరాబాద్‌లో ఎంటెక్ ఫస్టియర్ చదువుతోంది. జూలై 26నే ఆమె ఫస్టియర్‌లో చేరింది. ఇంతలోనే ఆమె ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఇక్కడే చదువుతున్న కార్తీక్ అనే విద్యార్థి గత నెల 17న అదృశ్యమై విశాఖపట్నం బీచ్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ ఘటన జరిగి 20 రోజులు కూడా కాకముందే మరో ఘటన జరగడం కలకలం రేపింది.

భారతదేశంలో ప్రతి 55 నిమిషాలకు ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటున్నాడు. 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో, 14-17 సంవత్సరాల వయస్సు గల వారిలో కూడా ఆత్మహత్యాలోచనాలు పసి మనసులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఒక విద్యా సంవత్సరంలో ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా 150 మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఒక సంవత్సరంలో ఒక్క హైదరాబాద్‌లోనే 30 మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు

### తల్లిదండ్రులు మరియు విద్యార్థుల మధ్య అంతరం

తల్లిదండ్రులు, విద్యార్థుల మధ్య జనరేషన్ గ్యాప్ వల్ల తల్లిదండ్రులు తమ సొంత అభిప్రాయాలను, అంచనాలను పిల్లలపై రుద్దుతున్నారని, ఇది వారిలో డిప్రెషన్, నిరాశకు దారితీస్తుందని, ఇది ఆత్మహత్యలకు దారితీస్తుంది. యుక్తవయసులో ఉన్న విద్యార్థులు తమ తల్లిదండ్రుల కోరికలు మరియు ఆకాంక్షల వల్ల తలెత్తే సంఘర్షణలను పరిష్కరించలేరు. సరైన శ్రద్ధ యొక్క వారి వాస్తవ అవసరానికి వ్యతిరేకంగా, వారు ఒత్తిడి, పోలికలు మరియు కొన్నిసార్లు ఘర్షణను ఎదుర్కొంటారు.

### విద్యా సంస్థల పాత్ర

విద్యా సంస్థల పాత్రను విస్మరించలేం. కాలేజీలు కేవలం మార్కులు, గ్రేడ్‌లపైనే దృష్టి పెడతాయని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని బాలల హక్కుల కార్యకర్తలు అంటున్నారు. ప్రతి విద్యార్థికి ఒక నిర్దిష్ట విషయంపై ఆసక్తి లేదా ప్రతిభ ఉండవచ్చు, కానీ వారందరినీ ఒకటే నేర్చుకోమని, చదవమని బలవంతం చేయడం వారిని ఇబ్బందులకు గురిచేస్తోంది. పాఠశాల నుండి కళాశాలకు మారడం క్యాంపస్ జీవితాన్ని

ఆస్వాదించడం, బంకింగ్ చేయడం, సినిమాల ను ఆస్వాదించడం మరియు కొత్త స్వేచ్ఛను ఆస్వాదించడం వంటి గొప్ప అనుభూతిని ఇస్తుంది. ఫ్యాషనబుల్ దుస్తులు ధరించాలని, మోడ్రన్ బైక్ లు, స్మార్ట్ ఫోన్లు కొనాలన్న విద్యార్థుల కోరిక కూడా చాలా మంది తల్లిదండ్రులు తీర్చలేక పోతున్నారు. పీర్ గ్రూప్‌తో పోటీ కూడా నిరాశకు దారితీస్తుంది.

## విద్యార్థి మానసిక ఆరోగ్య సమస్యల హెచ్చరిక సంకేతాలు

1. కుటుంబం మరియు స్నేహితుల నుండి ఒంటరిగా ఉండటం 2. స్వీయ హాని 3. మానసిక స్థితి మరియు ప్రవర్తనలో తీవ్రమైన మార్పులు (విపరీతమైన భయం, విచారం, చికాకు) 4. నిద్ర, ఆహారపు అలవాట్లలో మార్పులు 5. డ్రగ్స్ మరియు ఆల్కహాల్ వాడకం 6. ప్రమాదకర ప్రవర్తనలలో పాల్గొనడం 7. ఇంతకు ముందు ఆనందించే కార్యకలాపాలపై తక్కువ ఆసక్తిని కలిగి ఉంటారు.

ఒకే తరగతిలోని 20% పట్టణ విద్యార్థులు డిప్రెషన్‌తో బాధపడుతున్నారు. గణాంకాల ప్రకారం, గత మూడేళ్లలో భారతదేశ వ్యాప్తంగా 26,000 మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. విద్యార్థుల ఆత్మహత్యల్లో ఎక్కువ భాగం ఒత్తిడి, డిప్రెషన్ మరియు ఆందోళన వంటి అంతర్లీన మానసిక కారణాల వల్ల సంభవిస్తుంది. అవాస్తవ అంచనాలు, తల్లిదండ్రుల నుండి ఒత్తిడి మరియు తోటివారి నుండి మద్దతు లేకపోవడం వల్ల ఇవి సంభవించవచ్చు.

## మానసిక మద్దతు అవసరం

విద్యావేత్తలు, తల్లిదండ్రులు మరియు సహచరులు ఈ హెచ్చరిక సంకేతాల పట్ల అప్రమత్తంగా ఉండి మానసిక ఆరోగ్యంతో పోరాడుతున్న విద్యార్థులకు మద్దతు మరియు వనరులను అందించడం చాలా ముఖ్యం. ఈ సమస్యలను ముందుగానే పరిష్కరించడం ద్వారా, విషాదాలను నివారించడానికి మరియు విద్యార్థులందరికీ ఆరోగ్యకరమైన మరియు మరింత సహాయక వాతావరణాన్ని అందించడంలో సహాయపడగలం.

## బైబిల్లోని వ్యక్తులు ఒత్తిడిని మరియు ఆందోళనను ఎలా అధిగమించారో చూద్దాం

**మోషే:** ఇశ్రాయేలీయుల గొప్ప నాయకుడైన మోషే ఐగుప్తు మరియు అరణ్యంలో తన జీవితమంతా అనేక భావోద్వేగ సవాళ్లను ఎదుర్కొన్నాడు. శిశువుగా, అతను ఫరో ఇంట్లో పెరినప్పుడు, తన గుర్తింపుకు సంబంధించి గందరగోళం కలిగి ఉండవచ్చు. పెద్దవాడైన తరువాత, తన నిజమైన వారసత్వాన్ని కనుగొన్నప్పుడు మరియు తన ప్రజల బాధలను చూసినప్పుడు, మోషేకు సానుభూతి కలిగింది. అతను తన ప్రజలను ఐగుప్తు నుండి మరియు అరణ్యంలోకి నడిపించినప్పుడు తన భావోద్వేగాలు మరింత తీవ్రమయ్యాయి, అక్కడ వారు అనేక కష్టాలు మరియు అడ్డంకులను ఎదుర్కొన్నారు. ఈ భావోద్వేగ సమస్యలు ఉన్నప్పటికీ, మోషే వారి కంటే పైకి ఎదగగలిగాడు మరియు శక్తివంతమైన మరియు స్ఫూర్తిదాయకమైన నాయకుడిగా తన విధిని నెరవేర్చుకోగలిగాడు, తన ప్రజలను స్వేచ్ఛ మరియు వాగ్దానం చేయబడిన భూమి వైపు నడిపించాడు.

**దావీదు:** కష్టాలు, ఒత్తిడి మరియు గందరగోళం మధ్య దావీదుకున్న శాంతి బహుశా అతను కీర్తనలలో వ్రాసినట్లుగా, దేవుని శక్తిపై అతని లోతైన విశ్వాసం మరియు నమ్మకం నుండి పుట్టింది. ప్రార్థన, ధ్యానం ద్వారా దేవుని నుండి ఓదార్పుని పొందాడు. ఫలితంగా సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొన్నాడు. అంతేకాక, ఒక గొర్రెల కాపరిగా, యోధునిగా దావీదు యొక్క అనుభవాలు ప్రతికూల సమయాల్లో దేవునిపై నమ్మకాన్ని అభివృద్ధి చేసి ఉండవచ్చు.

**దానియేలు, అతని స్నేహితులు:** దానియేలు, అతని స్నేహితులు బబులోనుకు బందీలుగా తీసుకెళ్ళినప్పటికీ అంకితభావంతో ప్రతికూల పరిస్థితులలో కూడా విద్యను కొనసాగించారు. వారు దైవిక జ్ఞానం కోసం తమ నమ్మకాలను, విలువలను విడిచిపెట్టలేదు. వారి సంకల్పం గందరగోళం మధ్య కూడా మేధోపరంగా అభివృద్ధి చెందగల సామర్థ్యాన్ని ప్రదర్శించారు.

## క్రైస్తవ ఆధునిక విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ ఒత్తిళ్లు

**1. అకడమిక్ ఒత్తిడి:** అకడమిక్స్‌లో రాణించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు కలిగే అధిక స్థాయి ఒత్తిడి.

**2. ఆధ్యాత్మిక పోరాటాలు:** విద్యా మరియు సామాజిక ఒత్తిళ్ల మధ్య విశ్వాసానికి సంబంధిన పద్ధతులు, సందేహాలు, ప్రశ్నలు, అంతర్గత సంఘర్షణల మధ్య, పరిచర్యను మరియు విద్యను బ్యాలెన్స్ చేసుకోలేకపోవుట ఒత్తిడికి కారణమవుతాయి.

**3. తోటి వారి ఒత్తిడి:** లౌకిక నియమాలకు

అనుగుణంగా ఉండాలనే ఒత్తిడి లేదా తోటివారితో సరిపోయేలా క్రైస్తవ విలువలతో రాజీపడడం ఒకరి విశ్వాస గుర్తింపును కాపాడుకోవడంలో ఉద్రిక్తత, గందరగోళాన్ని, ఒత్తిడిని సృష్టిస్తాయి.

**4. సమయ నిర్వహణ:** చర్చి కార్యకలాపాలు, వ్యక్తిగత ప్రార్థన సమయం, విద్యాపరమైన బాధ్యతలు మరియు పాఠ్యేతర కార్యకలాపాలను సమతుల్యం చేయడం సవాలుగా ఉంటుంది, ఫలితంగా ఒత్తిడి మరియు అధిక ఒత్తిడికి దారితీస్తుంది.

**5. సంబంధాలలో సవాళ్లు:** క్రైస్తవ విలువలను నిలబెట్టేటప్పుడు ఆపోజిట్ సెక్స్, స్నేహితులతో సంబంధాలు మరియు కుటుంబ ఆకాంక్షలకు తగ్గట్టుగా మసలు కోవడం మానసిక గందరగోళానికి, సంఘర్షణకు దారితీస్తుంది.

**6. ఆర్థిక భారాలు:** కళాశాల ఫీజులు, దైనందిన ఖర్చులు మరియు పరిచర్యకు, మిషన్స్‌కు ఆర్థిక సహాయం లాంటివి కూడా భారమయ్యి ఒత్తిడికి దారితీస్తాయి.

**7. విచక్షణతో కూడిన జీవిత నిర్ణయాలు:** సామాజిక ఆకాంక్షలు మరియు వ్యక్తిగత కోరికల మధ్య కెరీర్ ఎంపికలు, సంబంధాలు మరియు భవిష్యత్తు ప్రణాళికలు ఆందోళన మరియు గందరగోళాన్ని సృష్టిస్తాయి.

## ఒత్తిడి మరియు గందరగోళాన్ని ఎదుర్కోవడానికి వ్యూహాలు

**1. ప్రార్థన మరియు ధ్యానం:** స్థిరమైన ప్రార్థన జీవితాన్ని కలిగి దేవుని సన్నిధిలో మార్గదర్శకత్వం, శాంతి మరియు బలాన్ని కనుగొనడానికి లేఖనాలను ధ్యానిస్తూ సమయాన్ని వెచ్చించాలి.

**2. మద్దతు కోరాలి:** కష్ట సమయాల్లో జ్ఞానాన్ని అందించగల తోటి క్రైస్తవ విద్యార్థుల మద్దతు, సలహాలను కోరాలి.

**3. ప్రాధాన్యతలను ఏర్పరచుకోవాలి:** నిర్ణయాలు తీసుకునేటప్పుడు మీ ప్రధాన విలువలను గుర్తించి తదనుగుణంగా మీ కార్యకలాపాలు, కట్టుబాట్లు విశ్వాస కేంద్రంగా ఉండేలా ప్రాధాన్యతలను ఏర్పరచుకోవాలి.

**4. సమయ నిర్వహణ:** అకడమిక్ స్టడీస్, ఆధ్యాత్మిక అభ్యాసాలు, విశ్రాంతి మరియు వినోదం కోసం షెడ్యూల్‌ను రూపొందించుకోవాలి. సమర్థవంతమైన సమయ నిర్వహణ ఒత్తిడిని తగ్గించి మంచి ఫలితాలను ఇస్తుంది.

**5. ఆరోగ్యకరమైన సరిహద్దులు:** సామాజిక కార్యకలాపాలు, మీడియా వినియోగం, విద్యాపరమైన డిమాండ్లను పరిమితం చేయడం ద్వారా ఆత్మగౌరవం, శ్రేయస్సును కాపాడుకోవచ్చు.

**6. స్వీయ-సంరక్షణ సాధన:** క్రీడలు, అభిరుచులు మరియు ప్రకృతిలో సమయం వంటి స్వీయ-సంరక్షణ కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా శారీరకంగా, మానసికంగా మరియు ఆరోగ్యంగా ఉండవచ్చు.

**7. దేవుని ప్రణాళికపై విశ్వాసముంచాలి:** దేవుడు సార్వభౌమాధికారుడని మరియు మన జీవితానికి ఒక ఉద్దేశ్యం ఇచ్చాడని ఎరిగితే, అనిశ్చితి లేదా సవాళ్లను ఎదుర్కొన్నప్పుడు కూడా దేవుని మార్గదర్శకత్వంపై ఆధారపడగలం.

**8. సహవాసానికి ప్రాధాన్యత నివ్వాలి:** చర్చి కార్యక్రమాలు, బైబిల్ స్టడీస్, ప్రార్థన సమావేశాలు లేదా ఆత్మీయ సమావేశాలకు హాజరవ్వడం ద్వారా, సారూప్యత గల వ్యక్తులతో కనెక్ట్ అవ్వడం ద్వారా విశ్వాస ప్రయాణంలో ముందుకు సాగవచ్చు.

## ముగింపు

దేవుని బలంపై ఆధారపడడం మరియు ఈ వ్యూహాలను అమలుచేయడం ద్వారా బలమైన క్రైస్తవ పునాదిని కలిగి విద్యార్థి జీవితంలోని ఒత్తిడిని, గందరగోళాన్ని అధిగమించవచ్చు. మన శ్రేష్ఠతను సాధించడంలో ఉత్తమమైన, అత్యున్నతమైన, ఉదాత్తమైన వాటిపై దృష్టి కేంద్రీకరించినప్పుడు, మనం నమన్య కంటే వరిష్కారంలో భాగమవుతాము.

మన జీవిత సముద్రంలో ఎన్ని తుఫాన్లు వచ్చినా, దోనెలో యేసు ఉన్నంతకాలం మన ప్రయాణం క్షేమమే. ఒక్క మాటతో తుఫానును ఆపగలిగిన యేసయ్య నీ, నా ఒత్తిడిలను, ఆందోళనలను ఆపివేయగలడు. ఆయన గాఢాంధకార లోయలో భయాన్ని పారద్రోలి, చెరసాలలో స్తుతి కీర్తనలను నింపే దేవుడు. ఆయన చిత్తానికి లోబడి, ఆయన కోసం జీవించడానికి ఒక్క అడుగు ముందుకు వేస్తే 100 అడుగులు మన కొరకు వేసి మన గందరగోళాన్ని అణచివేయగలడు అని నమ్ముదాం!

– రక్షణ్ శీలం,
గ్రాడ్యుయేట్, కొత్తగూడెం



# Bible Study Topic: Shepherding the Suffering (1 Peter 5:1–11)

## Observation:

The author introduces himself as "Peter, an apostle of Jesus, and claims to have witnessed "Christ's sufferings" (5:1). He was thus one of the twelve disciples (Mark 3:16–19) and a man who knew from experience how fear of persecution can lead people to deny Jesus (Mark 14:66–72). But Christ forgave his denial and entrusted him with shepherding the church (John 21:15–19). He had become a spokesman of the early church in Jerusalem (Acts 2:14) and was among the first to preach the gospel to Gentiles (Acts 2–5; 10, 15).


## Interpretation:

In difficult times, leaders need to encourage others. Peter models this as he writes to the elders not as a superior but as a fellow elder and a witness of Christ's sufferings. The suffering church is God's flock that has been entrusted to their care. Their leadership should thus not merely be a duty or a way to exploit others or enjoy power. They should be willing to serve and should lead by example. When the Chef Shepherd appears, you will receive the crown of glory that will never fade away. While the elders must demonstrate humility by not being domineering, the young must demonstrate humility by honouring their elders (5:5). In fact, everyone in the fellowship should show humility in their interactions with each other. Peter supports this position from Scripture, quoting Proverbs 3:34 to the effect that God shows favour to the humble but is opposed to the proud. Those who walk humbly before God, as Christ did, will in time be lifted up as Christ was. Rather than worrying about their own status or needs, they should humbly trust in God's care (5:7). All Christians must also be alert with a sober mind (5:8). Christians are under attack, not only by other people but also by the devil. So they must not allow themselves to become careless. If they do, they will be easy prey. All Christians must steadfastly resist the devil by standing firm in the faith like their fellow believers throughout the world, who are also enduring persecution (5:9). Troubled times are not endless. The God of all grace has called believers not only to suffer but also to share his eternal glory after they have suffered a little while. God himself will restore them and make them strong, firm, and steadfast (5:10). God's grace empowers believers to overcome and finish well. The devil, unjust authorities, cruel taskmasters, or earthly trials will not get the better of us since all dominion and power belong to our gracious God (5:11). He cares for you; nothing to worry about. Amen.

## Application:

1. Are we shepherding God's flock in a godly way?
2. Are our lives exemplary to our flock?
3. How can we be humble in all areas of our lives, like our Lord Jesus Christ?
4. Why do we need to have an alert and sober mind in our daily spiritual lives? What happens if we are not alert?
5. By God's grace, all our sufferings are for a short period of time. Do we have hope in the Lord in our tough times?

**- Jyothi Rajesh**
**Staff, Hyderabad**



# Q & A on Doctrine of Man

**1.How does the doctrine of man differ from other religions?**

In Christianity, the doctrine of man is deeply rooted in the belief that humans are created in the image of God (Gen 1:26, 27) This means that humans possess inherent dignity, worth, and moral responsibility. However, Christianity also teaches the concept of original sin, which asserts that humanity inherited a sinful nature from Adam and Eve's disobedience in the Garden of Eden.

As a result of original sin, humans are inherently flawed and separated from God. This separation leads to spiritual death and the inability to achieve salvation on one's own merit. However, Christian doctrine also emphasizes the redemption offered through Jesus Christ. Through his sacrificial death and resurrection, Christians believe that humanity can be reconciled with God and restored to a right relationship with Him.

**2.What are the key beliefs about human nature in Christianity?**

**1. Creation in the Image of God**

"So God created mankind in his own image, in the image of God he created them; male and female he created them." (Genesis 1:27)

**2.Original Sin and result**

"Therefore, just as sin entered the world through one man, and death through sin, and in this way death came to all people, because all sinned." (Rom 5:12) "For all have sinned and fall short of the glory of God." (Rom 3:23)

**Sinfulness:** Humanity inherited a sinful nature, which manifests in selfishness, disobedience, and moral failings. This sinfulness affects every aspect of human life, including thoughts, desires, and actions.

**Spiritual Separation:** The sin caused a separation between humanity and God. This separation is spiritual in nature, leading to a sense of alienation from God and a longing for reconciliation.

**Brokenness:** The sin introduced brokenness into the human condition, resulting in suffering, pain, and

imperfection. This brokenness affects individuals, relationships, and society as a whole.

**Consequences of Sin:** The fallen nature of humanity leads to various consequences, including guilt, shame, and death (both physical and spiritual). Despite the fallen nature of humanity, Christianity teaches that God offers redemption and salvation through Jesus Christ. Through his sacrificial death and resurrection, Christians believe that humanity can be reconciled with God and restored to a right relationship with Him. The concept of fallen nature underscores the need for salvation and the transformative power of God's grace in overcoming the effects of sin.

**Salvation through Jesus Christ:** "For God so loved the world that he gave his one and only Son, that whoever believes in him shall not perish but have eternal life." (John 3:16)

"But God demonstrates his own love for us in this: While we were still sinners, Christ died for us." (Romans 5:8)

**3.What role does the doctrine of man play in shaping beliefs about the afterlife and the ultimate destiny of individuals?**

According to Christian teaching, humans have an immortal soul that continues to exist after physical death. The destiny of individuals in the afterlife is determined by their relationship with God during their earthly lives. Those who accept Jesus Christ as their personal savior and follow him are believed to experience eternal life in the presence of God (John 3:16). Conversely, those who reject God's salvation face eternal separation from Him (Matthew 25:46). The doctrine of man underscores the importance of spiritual redemption and the need to prepare for the afterlife by living in accordance with God's will.

**4.How does the doctrine of man influence moral and ethical decisions?**

Overall, the doctrine of man provides a foundational framework that shapes individuals' moral perceptions, motivations, and decisions by offering insights into human nature, accountability, ethical guidelines, consideration for others, motivations for virtue, and encouragement of personal growth.

- C.Ch.Nagaraju, Nizamabad Staff

✦✦✦✦✦✦✦✦✦

## ఏప్రిల్ '24 పజిల్ - హొషేయ గ్రంథము (9-11 అధ్యాయాలు)

1. అరణ్యంలో ఏ పండ్లు దొరికినట్లు ఇశ్రాయేలు వారు నాకు దొరికిరి?
2. ఎవరి కీర్తి పక్షి వలె ఎగిరిపోతుంది?
3. వారి చెడుతనమంతయు ఎక్కడ కనబడుచున్నది?
4. ఏ దూడ విషయమై షోమ్రోను నివాసులు భయపడదురు?
5. ఇశ్రాయేలు వారి పాపస్వరూపమైన ఆవెనులోని ఏ స్థలములు లయమగును?
6. ఇశ్రాయేలూ, ఏ దినముల నుండి పాపము చేయుచు వచ్చిరి?
7. మీరు చేసిన ఏ దుష్ట క్రియలను బట్టి బేతేలు మీకు నాశనకరమగును?
8. నేను అతని ఎడల ప్రేమ కలిగి ఎవరిని ఐగుప్తు దేశంలో నుండి పిలిచితిని?
9. ఏ విధంగా నేను వారిని బంధించి ఆకర్షించితిని?
10. నన్ను విసర్జించినందున ఎవరు వారి మీద ప్రభుత్వము చేయును?
11. నేను మీ మధ్య ఎటువంటి దేవుడను?
12. ఆయన ఏమి చేయగా పశ్చిమ దిక్కున ఉన్న జనులు వణకుచు వత్తురు?
13. నన్ను ఏమి చేయవలెనని నా జనులు తీర్మానం చేసుకున్నారు?
14. వారు ఏ విధంగా పక్షులు ఎగురునట్లుగా ఐగుప్తు దేశంలోనికి వత్తురు?
15. ఎఫ్రాయిము వారు వేటితో నన్ను ఆవరించి ఉన్నారు?

– కె. కిరణ్ కుమార్,
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్, మహబూబ్‌నగర్



# జాన్ హస్

**(1372-1415)**

## సంఘ కాపరి మరియు సంస్కర్త

## "సత్యం గెలుస్తుంది"

అది ప్రాగ్‌లోని విశాలమైన ఓల్డ్ టౌన్ స్క్వేర్ మధ్యలో గల స్మారక చిహ్నం. 1915లో ఏర్పాటు చేసిన ఈ భారీ విగ్రహం గొప్ప చెక్ సంస్కర్త జాన్ హస్ మరణించిన ఐదు వందల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మించబడింది. "ఒకరినొకరు ప్రేమించండి, ప్రతి ఒక్కరికీ సత్యాన్ని ప్రకటించండి" అనే పదాలు ఈ స్మారక చిహ్నం యొక్క పునాది చుట్టూ చెక్కబడ్డాయి. హస్ జీవితం మరియు పరిచర్య ఆదిమ క్రైస్తవ సంఘ చరిత్రలో ఎంతో ప్రాముఖ్యమైనదైనప్పటికీ ఆయన చేసిన గణనీయమైన కృషిని క్రైస్తవ ప్రపంచం తగినంతగా గుర్తించలేదు.

### వేదాంత విద్యార్థిగా

జాన్ హస్ (క్రీ.శ.1372-1415) దక్షిణ బొహేమియా దేశంలో పేదరికంలో జన్మించాడు. ప్రస్తుతం చార్లెస్ విశ్వవిద్యాలయంగా పిలువబడే ప్రాగ్ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించి, 1396లో మాస్టర్స్ డిగ్రీని పొందాడు. అదే సంవత్సరం అధ్యాపకుడిగా చేరి 1412 వరకు బోధించాడు. హస్ విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ డీన్ మరియు తరువాత రెక్టార్‌గా పనిచేశాడు. సంఘ నిర్మాణ ప్రారంభ కాలంలో హస్ ఆంగ్ల సంస్కర్త జాన్ విక్లిఫ్ రచనలను చదివాడు. హస్ విక్లిఫ్ యొక్క అగస్టీనియన్ వేదాంతశాస్త్రంతో ప్రేరణ పొందాడు ముఖ్యంగా సంఘ స్వభావ విషయంలో అతని ఆలోచనలను సమీప బోహేమియన్ రచనల ద్వారా కూడా హస్ ప్రభావితమయ్యాడు.

### సంఘ కాపరిగా

1402లో హస్ పెరుగుతున్న బోహేమియన్ సంస్కరణ ఉద్యమానికి కేంద్రమైన బెత్లెహేమ్ చాపెల్ నందు సంఘ కాపరిగా బాధ్యతను చేపట్టాడు. "రొట్టెల గృహం" అని అర్థంతో బెత్లెహేమ్ అనే పేరు ఎంపిక చేయబడింది. ఈ ప్రార్థనా మందిరం సాంప్రదాయ లాటిన్ భాషలో కాకుండా ప్రాంతీయ భాషలో బోధించడానికి ఒక ప్రదేశంగా స్థాపించబడింది. ఇది పాశ్చాత్య కాథలిక్ సంఘ గురువులు మరియు అధికారులలో అనైతికత మరియు అవినీతి విచ్చలవిడిగా ఉన్న కాలం. హస్ తన యొక్క ఉపన్యాసాలలో తరచుగా అవినీతిని ముఖ్యంగా కొనసాగుతున్న సిమోనీ లేదా పురాతన చర్చి కార్యాలయాల కొనుగోలును ప్రస్తావించేవాడు. ధనవంతులైన తల్లిదండ్రులు మరియు ఇతరులు వారి కుమారులకు ఒత్తిడి లేని జీవనోపాధి లాభదాయకమైనదని వాటిని పొందడం కొరకు సంఘంలో స్థానాలను ఆశించేవారు. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే, ఈ మనుష్యులు తమ నాయకత్వాన్ని దేవుని సేవగా చూడకుండా, ఆధ్యాత్మిక శూన్యతను సృష్టించారు. ఆధ్యాత్మిక ఉత్సాహంతో కూడిన హస్ తన సందేశాలలో గురువుల బ్రహ్మచర్యం మరియు ధన దుర్వినియోగంతో సహా నైతిక స్వచ్ఛతకు సంబంధించిన క్లిష్టమైన సమస్యలను కూడా ప్రస్తావించేవాడు. ఇవి తరచుగా మతాధికారులకు మరియు సంఘ పెద్దలకు కోపం తెప్పించేవి.

తన పరిచర్య ప్రారంభంలో ఒకానొక దశలో,

హస్ లేఖనాలలోని సత్యాలను బోధించడం ద్వారా దోషిగా నిర్ధారించబడ్డాడు. పోప్ లేదా సంఘ ఆజ్ఞలను వారు లేఖనాలతో ఏకీభవించినంతవరకు మాత్రమే పాటించాలని వాటి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పాడు. హస్ యొక్క అంతర్గత జీవితానికి మరియు ప్రేరణకు ఉత్తమ మార్గం అతని లేఖల ద్వారా బహిర్గతమయ్యింది. అపొస్తలుల కార్యములు 5:29లోని పేతురు చెప్పిన మాటలను "మనుష్యులకు కాదు దేవునికే మేము లోబడవలెను" అని హస్ తన స్నేహితులకు పదేపదే గుర్తుచేసేవాడు.

## సంఘ సంస్కర్తగా

సంఘ నిబంధనలను అనుసరించడానికి హస్ ప్రతిఘటించడం నాయకత్వానికి మరింత చికాకు కలిగించింది. తరచూ వారు అతనిని ఖండించి సంఘం నుంచి బహిష్కరించేవారు. తన నాల్గవ బహిష్కరణ తరువాత, హస్ స్వచ్ఛందంగా 1412 నుండి 1414 వరకు ప్రవాసంలోకి వెళ్లి దక్షిణ బొహేమియాలోని సంపన్న వర్గాల మధ్య నివసించాడు. ఈ కాలంలో (1413), అతడు సంఘం గురించి రాసిన అత్యంత ప్రభావవంతమైన గ్రంథం 'డి ఎక్లెసియా'తో సహా అనేక పుస్తకాలను వ్రాశాడు. ఇతర ప్రధాన రచనలలో సిమోనీ, అపొస్తలుల విశ్వాస ప్రమాణం గూర్చిన వివరణలు, పది ఆజ్ఞలు మరియు ప్రభువు ప్రార్థన, మరియు 'ది డాటర్' అని పిలువబడే భక్తికి సంబంధించిన లఘు రచన (ఇది హస్ తన స్నేహితుని ద్వారా తెలిసిన మహిళల సమాజం కోసం వ్రాయబడింది) మరియు రక్షణకు సరైన మార్గాన్ని తెలుసుకోవడం ఎలా? అనే రచనలను చేశాడు. 1414 లో హస్ తనతో వ్యవహరించడానికి ఏర్పాటు చేసిన కౌన్సిల్ కు హాజరు కావడానికి జర్మనీలోని కాన్ స్టాన్స్(Constance, Germany) వెళ్లడానికి అంగీకరించాడు.

1378 గ్రేట్ స్కిజం (Great Schism) యొక్క ప్రారంభాన్ని సూచించింది. ఇద్దరు లేదా ముగ్గురు ప్రత్యర్థి పోపులు ప్రత్యేక ఆధిపత్యం కోసం పోరాడారు. హస్ బోధ మతవిద్వేషపూరితమైనదిగా ఖండించ బడింది మరియు సంఘ సభ్యులుగా ఉన్న పండితులైన వారి ముందు తనను తాను సమర్థించుకునే అవకాశం లభిస్తుందని అతను అమాయకంగా భావించాడు. అందుకు బదులుగా, ఖైదు చేయబడ్డాడు తరువాత విక్లిఫ్ యొక్క అనుచరుడిగా శిక్షించబడ్డాడు. చివరకు 1415 జూలై 6న మొండివాడు మరియు మత విద్రోహిగా ఆరోపించబడి కాల్చివేయబడ్డాడు.

## ప్రొటెస్టంట్ల నుండి స్పందన

మార్టిన్ లూథర్ కంటే ముందే ప్రముఖ ప్రొటె స్టెంట్లు హస్ బోధనలను స్వీకరించారు. లూథర్ హస్ పట్ల తన అవగాహన పెరుగుతున్నకొలదీ అతనిని ప్రశంసించాడు. తన ఆశ్రమ లైబ్రరీలో హస్ చేసిన కొన్ని ప్రసంగాలను కనుగొన్నప్పుడు హస్ పట్ల అతనికి గల వ్యతిరేకత అభిమానంగా మారింది.

1952లో రాసిన హ్యారీ ఎమర్సన్ ఫోస్డిక్ యొక్క"గ్రేట్ వాయిసెస్ ఆఫ్ ది రిఫర్మేషన్", బైబిల్ పట్ల హస్ యొక్క అంకితభావం విమర్శనాత్మకంగా ముఖ్యమైనది అని పేర్కొన్నాడు.

"ఎవాంజెలికల్" అని చెప్పుకునే రచయితలలో డేవిడ్ ఓటిస్ ఫుల్లర్ యొక్క వాలియంట్ ఫర్ ది ట్రూత్: ఎ ట్రెజరీ ఆఫ్ ఎవాంజెలికల్ రైటింగ్స్ (1961) సంఘంపై హస్ యొక్క రచనల ప్రభావం గురించిన ఒక భాగాన్ని కలిగి ఉంది. తిమోతి లార్సెన్ తన అత్యంత గౌరవనీయమైన రిఫరెన్స్ రచన బయోగ్రాఫికల్ డిక్షనరీ ఆఫ్ ఎవాంజెలికల్స్ (2003)లో హస్‌ను కూడా చేర్చాడు.

## నేటిదినాలకి జాన్ హస్ సందేశం

మొదట, హస్ మనల్ని లేఖనాలలో బలంగా ఉండమని సవాలు చేస్తాడు. తనను ఉరితీయడానికి ముందు రోజు బొహేమియాలోని తన స్నేహితులకు ఉత్తరం రాస్తూ, తన పరిచర్యలో "దేవుని వాక్యంలో శ్రద్ధగా ఉండండి" అని ఆయన ప్రకటంచాడు. "లేఖనాలలో తన పునాది, ఆహారం, దాని ద్వారా తన ఆత్మ పునరుత్తేజితంగా ఉంటుందని, సత్యం నిమిత్తమై ప్రత్యర్థులందరికీ వ్యతిరేకంగా అది బలంగా ఉంటుందని" హస్ వ్యక్తిగతంగా ప్రకటించాడు. అందుకే ఆయన ఆ వాక్యాన్ని అనుసరించి, తన స్నేహితులు కూడా అంతే ఉత్సాహంగా ఉండాలని, దాని బోధలకు అనుగుణంగా ఉండాలని, ఎల్లప్పుడూ "దేవుని వాక్య ప్రేమలో దృఢంగా ఉండాలని, గొప్ప కోరికతో దానికి కట్టుబడి ఉండాలని" ప్రోత్సహించాడు.

హస్ యొక్క పత్రిక పేరు తెలుసుకోవడం మరియు చేయడం (ఖఅశీషఱఅస్త్ర ఉ ఐశీఱఅస్త్ర). లేఖనాన్ని తెలుసుకోవడానికి ఆయన ఇచ్చిన ప్రాముఖ్యతకు మించి, "చేయడం" మరియు దానిలోని సత్యం కొరకై జీవించడం వంటివాటిని

ఆయన ఆచరించాడు, ప్రోత్సహించాడు. తన బహిష్కరణ సమయంలో ప్రకటించలేకపోయినప్పుడు ఎంతో దు:ఖించాడు."

చెక్ బైబిల్ యొక్క అనువాదానికి హస్ యొక్క సహకారం గణనీయమైనది. సామాన్యుడికి మరింత చేరువయ్యేందుకు ఆయన కృషి చేశాడు. ఆ తర్వాత లూథర్, కాల్విన్‌ల మాదిరిగానే హస్ కూడా లేఖనాల ను అధ్యయనం చేయడానికి, సత్యాన్ని కనుగొనడానికి తనను తాను అర్పించుకున్నాడు.

హస్ యొక్కరెండవ సవాలు యేసు క్రీస్తును సంఘానికి అధిపతిగా ఉంచడం. సంఘం యొక్క స్వభావాన్ని మరియు ఉద్దేశ్యాన్ని గురించి హస్ తన అవగాహనను లేఖనాల నుండి, ముఖ్యంగా అపొస్తల ుడైన పౌలు యొక్క రచనల నుండి, అగస్టీన్ రచనల నుండి రూపొందించాడు. హస్ దృష్టిలో సంఘం అనేది ప్రభువైన యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని అంగీకరించిన పరలోకం మరియు భూమిపై ముందుగా నిర్ణయించిన విశ్వాసులందరి సమ్మేళనం. పోప్ లేదా సంఘ కౌన్సిళ్లచే నియంత్రించబడే ప్రజల సంస్థ కాదు.

మూడవది, ప్రజలను దేవునితో అనుసంధానించ డానికి ఆరాధన యొక్క కేంద్రీకృతతను హస్ గుర్తించాడు. విశ్వాసులందరి యాజకత్వం గురించి లూథర్ బోధించడం, దేవునిపై వ్యక్తి దృష్టిని పెంపొందించడానికి ఉద్దేశించబడింది. దురదృష్టవ శాత్తు ఆరాధనలో మరింత సమాంతర దృష్టిని సృష్టించడానికి నేడు అనేక సంఘాలలో విభిన్న ధోరణి ఉంది.

నాలుగవది, హస్ నుండి వచ్చిన మరో ముఖ్యమైన సవాలు ఆధ్యాత్మిక జీవితాన్ని పెంపొందించుకోవడానికి సంబంధించినది. నామమాత్రపు క్రైస్తవ పదానికి, యేసును అనుసరించడానికి తన జీవితాన్ని అంకితం చేసే శిష్యుడికి మధ్య అవగాహనలో మన సమకాలీన అంతరాన్ని కనుగొనడం. తన సన్నిహిత మిత్రుడు మరియు మద్దతుదారులలో ఒకరితో మాట్లాడిన హస్, "ప్రభువైన యేసుక్రీస్తును దృఢంగా ప్రేమించండి" అని ఉద్బోధించాడు.

యేసు భూలోకంలో జీవించిన సంవత్సరాలు ఒక నమూనాగా పనిచేస్తాయి; విశ్వాసులు "పేదరికంలో, స్వచ్ఛతలో, వినయంలో క్రీస్తు జీవితాన్ని అనుసరించాలి." సత్యం కోసం హింసించబడడంలోని వాస్తవాలను గ్రహించి, తన మరణానికి ఒక నెల ముందు ఇలా వ్రాశాడు: "మీరు క్రీస్తుతో జీవించాలనుకుంటే క్రీస్తు కోసం చనిపోవడానికి భయపడవద్దు." అదేవిధంగా, హస్ "చెడుగా జీవించడం కంటే మంచిగా చనిపోవడం మంచిది" అని నొక్కి చెప్పాడు.

లేఖనాన్ని చదవడం మరియు ఆ సత్యాన్ని జీవించడానికి ప్రయత్నించడం అనే నిరంతర సందేశానికి మించి, ఆధ్యాత్మిక జీవితాన్ని పెంపొందించుకోవడానికి భక్తితో ప్రార్థించడం యొక్క ప్రాముఖ్యతను హస్ పేర్కొన్నాడు.

తమ స్వార్థం కోసం సంపదను వెతుక్కోవద్దని, పేదల అవసరాలను విస్మరించవద్దని హస్ బోధించాడు. పేరు చెప్పని ఒక వ్యక్తికి రాసిన లేఖలో, అపో. కార్య 2 ప్రకారము, "ఆస్తిని కలిగి యుండుటకు, ప్రత్యేకించి ప్రతిజ్ఞలు చేసేవారికి, అన్నిటిని ఉమ్మడిగా కలిగియుండుట ప్రాథమిక నియమము" అని గుర్తుచేశాడు.

ఇతర విషయాలతో పాటు, తన పరిచర్యలో ఒకప్పటి తన సన్నిహితులు తన గురించి తీవ్రమైన ఆరోపణలు చేసినప్పుడు ఆయన హృదయవిదారకమైన నమ్మకద్రోహాన్ని ఎదుర్కొన్నాడు. తన విభిన్న అనుభవాలలో, హస్ ఎల్లప్పుడూ దేవునిపై తన నిరీక్షణను ఉంచాడు. ఉరిశిక్ష గావించబడే సమయానికి రెండు వారాల ముందు తన సన్నిహిత మిత్రునికి రాసిన లేఖలో హస్ ఇలా రాశాడు: "సర్వశక్తిమంతుడైన దేవుడు లోక పునాదికి ముందు తాను ఎన్నుకున్న తన విశ్వాసుల హృదయాలను బలపరుస్తాడు, తద్వారా వారు మహిమ కిరీటాన్ని పొందుతారు."

## ముగింపు

జాన్ హస్ జీవితం, బోధన లూథర్‌కు మరియు ఇతర ప్రారంభ ప్రొటెస్టెంట్లకు మాత్రమే కాదు, నేటి దినాలలోని మనకు కూడా ముఖ్యమైనది. హస్ తరచుగా స్మరించుకునే ప్రసిద్ధ పదాలతో ముగించడం సముచితం: "కాబట్టి నమ్మకమైన క్రైస్తవుడు, సత్యాన్వేషి. సత్యాన్ని వినండి, సత్యాన్ని నేర్చుకోండి, సత్యాన్ని ప్రేమించండి, సత్యాన్ని మాట్లాడండి, సత్యానికి కట్టుబడి ఉండండి మరియు మరణం వరకు సత్యాన్ని పరిరక్షించండి."

**(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల నుండి సేకరించబడినది)**

**– రూత్ వినయ్, ప్రగతినగర్, హైదరాబాద్**



# తెలంగాణ రాష్ట్రస్థాయి ప్రేయర్ వాక్స్

## (25 ఏప్రిల్ నుండి మే 31 వరకు)

సువార్తకు సరైన మార్గాలు తెరువబడాలంటే ప్రార్థన ఒక ముఖ్యమైన ఆయుధం. చీకటి శక్తుల ప్రభావం నుండి ప్రతి విద్యార్థిని విడిపించడానికి ఇది ఒక సాధనంగా పనిచేస్తుంది. ప్రార్థన ద్వారా, మన రాష్ట్రంలో నాశనమైపోతున్న ప్రతి విద్యార్థి యేసు సందేశాన్ని మరియు ప్రేమను రుచి చూడడానికి మార్గం సుగమం చేయవచ్చు. అందుకు ఈ సంవత్సరం, రాష్ట్రంలోని ప్రతి కళాశాలను దర్శించి, ప్రార్థించే అద్భుతమైన అవకాశం, ప్రణాళికను మనం కలిగియున్నాం. ఈ ప్రణాళిక నేరవేర్పు ప్రార్థన ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది.

**ఈ ప్రణాళికను ఎవరు రూపొందించారు?**

ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రోత్సాహం మరియు అనుమతితో ఇవాంజలిజం అండ్ టెస్టిమోనీ డిపార్ట్‌మెంట్ రూపొందించింది.

**ముఖ్య ఉద్దేశ్యములు ఏమిటి?**

1. మన రాష్ట్రంలోని అన్ని కళాశాలల్లో అడుగుపెట్టి అక్కడి విద్యార్థులందరు రక్షణ పొందాలని అడుగుటకు. (33 జిల్లాలు, అన్ని కాలేజి సెంటర్స్ - రీచ్డ్ అండ్ అన్‌రీచ్డ్ సెంటర్స్, యూనివర్సిటీలు, ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్స్, ప్రతి మండలములోని కళాశాలలు)
2. ముఖ్యమైన సమాచారమును తెలిసికొనుటకు. ఉదా: జనరల్ ఇన్ఫర్మేషన్, మొత్తం కాలేజీల సంఖ్య, విద్యార్థుల సంఖ్య, ముఖ్యమైన కాలేజీల పేర్లు, హాస్టల్స్ వివరాలు, ముఖ్యమైన చర్చిల గురించిన సమాచారం.
3. 11 ఫోకస్ జిల్లా కేంద్రాల ప్రత్యేకత తెలుసుకోవడం మరియు ఆయా జిల్లాలలో ఉపవాస ప్రార్థనలు పెట్టడం.
4. ఇంతకు ముందెప్పుడూ ప్రార్థన సమావేశాలు జరగని స్ట్రాటజిక్ సెంటర్స్‌లో ప్రార్థనలు చేయడం.
5. ఇంతకు ముందు పరిచర్య జరిగి, ఇప్పుడు ఆగిపోయిన సెంటర్స్‌లో ప్రార్థనలు చేయడం.
6. అవకాశం దొరికితే 'ఇయు సండే'లు పెట్టడం/ కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్స్ పెట్టడం.

**ఏ తేదీల్లో ప్రార్థనలు చేయాలి?**

25 ఏప్రిల్ నుండి మే 31 వరకు.

| తేదీ | రీజియన్ |
|---|---|
| 25-30 ఏప్రిల్, 2024 | ఆదిలాబాద్ |
| 1-7 మే, 2024 | నిజామాబాద్ |
| 1-7 మే, 2024 | మహబూబ్‌నగర్ |
| 1 - 7 మే, 2024 | వరంగల్ |
| 8 - 15 మే, 2024 | మెదక్ |
| 8 - 15 మే, 2024 | ఖమ్మం |
| 15 - 21 మే, 2024 | నల్గొండ |
| 15 - 21 మే, 2024 | కరీంనగర్ |
| 22 - 31 మే, 2024 | హైదరాబాద్ |
| 22 - 31 మే, 2024 | రంగారెడ్డి |

| తేదీ | ఫోకస్ జిల్లాలు |
|---|---|
| 27, 28 ఏప్రిల్, 2024 | ఆసిఫాబాద్ |
| 27, 28 ఏప్రిల్, 2024 | ఆదిలాబాద్ |
| 1 - 2 మే, 2024 | జనగాం |
| 1 - 2 మే, 2024 | వరంగల్(రూరల్) |
| 4 - 5 మే, 2024 | మహబూబాబాద్ |
| 4 - 5 మే, 2024 | ములుగు |
| 4 - 5 మే, 2024 | నారాయణపేట |
| 6 - 7 మే, 2024 | నాగర్ కర్నూల్ |
| 9 - 10 మే, 2024 | సిద్దిపేట |
| 18 - 19 మే, 2024 | సిరిసిల్ల |
| 25 - 26 మే, 2024 | వికారాబాద్ |
| 25 - 26 మే, 2024 | ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్స్ |

**ఎవరు ప్లాన్ చేస్తారు?**

రీజినల్ కోఆర్డినేటర్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, స్టాఫ్ మరియు డిస్ట్రిక్ట్/డివిజనల్ ఇంచార్జ్‌లు

**ఎలా ప్రార్థన చేయాలి?**

1. మన జిల్లాకు కేటాయించబడిన రోజులలో ఒక

రోజు మనముంటున్న/స్థానిక కాలేజీ సెంటర్ లేదా జోన్‌లో ఉన్న కాలేజీలను దర్శించి ప్రార్థన చేయాలి.

2. ఇంకొక రోజు మనచుట్టూ ఉన్న ఇతర కాలేజీ సెంటర్‌లను దర్శించి ప్రార్థన చేయాలి.

3. ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్స్, యూనివర్సిటీలలో మరొక రోజు ప్రార్థన చేయాలి.

4. ఇంతకు ముందెప్పుడూ ప్రార్థనా సమావేశాలు జరగని స్ట్రాటజిక్ సెంటర్స్‌లో లేదా ఇంతకు ముందు పరిచర్య జరిగి ఇప్పుడు ఆగిపోయిన సెంటర్స్‌లో సమూహాలుగా ప్రార్థనలు చేయడం.

5. ఒకవేళ ఫోకస్ జిల్లా అయితే, ఇంకొక రోజు ఫోకస్ జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక, ఉపవాస ప్రార్థనలు నిర్వహించడం.

**ఉదాహరణ**

సంగారెడ్డి ఇయు మరియు ఇజియఫ్

- మే 8న సంగారెడిలోని లోకల్ కాలేజిలలో అడుగుపెట్టి ప్రార్థిస్తారు.
- మే 10న చుట్టుప్రక్కల ఉన్న హత్నూర, కొండాపూర్, జిన్నారం మండలాలను దర్శించి ప్రార్థిస్తారు.
- మే 12న ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్ ట్రిపుల్ఐటి హైదరాబాద్, గీతం యూనివర్సిటీలను దర్శించి ప్రార్థిస్తారు.

**ఎవరెవరు పాల్గొంటారు?**

ఇయు స్టూడెంట్స్ అందరు, ఇజియఫ్ గ్రాడ్యుయేట్స్ అందరు, స్టాఫ్, ఆఫీస్ బేరర్స్ పాల్గొంటారు. ఆసక్తి కలిగిన వారు వేరే జిల్లాల నుండి కూడా ఎక్కడైనా పాల్గొనవచ్చు.

**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

- ఎండ నుండి మనల్ని మనం కాపాడుకోవాలి.
- కాలేజీలలో సీసీ కెమెరాలు ఉండే అవకాశాలు ఉంటాయి గనుక గమనించుకోవాలి.
- ఇతరులు మనలను గమనించే అవకాశముంది గనుక జాగ్రత్తగా ఉండాలి.

**ఎలాంటి ఫలితాలను ఆశించవచ్చు?**

- దేవుడు మన ప్రార్థనను అంగీకరించి పరిచర్యను ఆశీర్వదిస్తాడు.
- మనం ప్రార్థిస్తున్నప్పుడు దేవుడు మనల్ని దర్శిస్తాడు కాబట్టి మన భారం పెరుగుతుంది.
- కొత్త స్టూడెంట్ కాంటాక్ట్స్ దొరికే అవకాశముంది.
- కాలేజీల సమాచారం తెలుస్తుంది.
- 'ఇయు సండే'లను నిర్వహించడం ద్వారా పరిచర్య గురించి సంఘాల్లో అవగాహన పెరుగుతుంది.
- రానున్న రోజుల్లో మరికొన్ని సెంటర్స్‌ను రీచ్ కాగలుగుతాం.

– ఇవాంజలిజం అండ్ టెస్టిమోనీ డిపార్ట్‌మెంట్,
యుఇయస్ఐ–టియస్

\+ + + + + + + +

## Masculine and Feminine Nouns

ENGLISH

**Masculine nouns** are words for men and boys, and male animals.
**Feminine nouns** are words for women and girls, and female animals.
Here are some more masculine and feminine nouns for people.

| **Masculine** | **Feminine** |
|---|---|
| boy | girl |
| man | woman |
| prince | princess |
| steward | stewardess |
| waiter | waitress |

Masculine nouns belong to the **masculine gender.**
Feminine nouns belong to the **feminine gender.**

Here are some masculine and feminine nouns for male and female animals and birds

| **Animal/bird** | **Male** | **Female** |
|---|---|---|
| chicken | rooster | hen |
| cattle | bull | cow |
| deer | buck | doe |
| donkey | jack | jenny |
| duck | drake | duck |
| fox | fox | vixen |

Nouns that end in **-ess** and **-ress** often belong to the feminine gender. For example:

act**ress** steward**ess**
lion**ess** tig**ress**
prince**ss** wait**ress**

మిషన్స్



# మిషన్స్ ఇంచార్జ్ నుండి మిషనరీ స్టూడెంట్‌గా...

## దైవిక పిలుపు

నేను మిషన్స్ ఇంచార్జ్‌గా ఉన్నప్పుడు నా మెంటార్ నాకు ఎక్కువగా మిషన్స్ గురించి చెప్పడం, మిషన్స్ బైబిల్ స్టడీస్‌కు తీసుకుని వెళ్ళేవారు. అన్న, తన మిషన్స్ అనుభవాలను పంచుకోవడం ద్వారా నేను ప్రోత్సహించబడ్డాను. అప్పటి నుంచి ప్రేయర్ వాక్స్ చేయడం, మిషన్స్ బైబిల్ స్టడీకి అంటెడ్ అయ్యేవాడిని.

ప్రభువు కృపను బట్టి డిప్లొమా ఫైనల్ ఇయర్‌లో నేను కడపలో జరిగిన యస్‌యంటిసికి (SMTC) వెళ్ళాను. అక్కడ డివోషన్స్, మిషన్ సర్వే ద్వారా ప్రభువు నాతో మాట్లాడడంతో నేను మిషనరీ స్టూడెంట్‌గా వెళ్లాలని నిర్ణయించుకున్నాను. అప్పటి నుండి, నేను మిషన్స్ మరియు నార్త్ ఇండియా గురించి ప్రార్థించడం ప్రారంభించాను.

## ప్రభువు చిత్తం చేయడానికి వచ్చిన అడ్డంకులు

నేను హైదరాబాద్‌లో బిటెక్ చదివాను. బిటెక్ చదువుతున్న సమయంలో, నేను నా జీవితంలో స్వంత నిర్ణయాలు తీసుకున్నాను. దేవుని చిత్తానికి వ్యతిరేకంగా, నేను యూపీఎస్సీ (UPSC) పై నా దృష్టిని కేంద్రీకరించాను. బిటెక్ ఫైనల్ ఇయర్ నుంచే యూపీఎస్సీకి చదవడం ప్రారంభించాను.

## వ్యతిరేకతలో కూడా ప్రభువు నడిపింపు

బిటెక్ పూర్తైయిన తర్వాత, నేను ఊహించని విధంగా ప్రభువు నన్ను యస్‌విపి (SVP)కి అటెండ్ అవ్వడానికి సహాయం చేశాడు. అప్పుడు చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్‌కు వచ్చాను. యస్‌విపి ద్వారా నార్త్ ఇండియాలోని పరిస్థితులు, అవకాశాలపై లోతైన అవగాహన పొందాను. ఈ అనుభవం ద్వారా, దేవుడు నాకు నార్త్ ఇండియా పైన మరింత భారాన్ని ఇచ్చాడు.

## స్వంత నిర్ణయాల కారణంగా

యస్‌విపి (SVP) తర్వాత నేను ఎంటెక్ కోసం నార్త్ ఇండియాలో సియుసెట్ (CUCET) కు అప్లై చేశాను, కానీ ఎంటెక్ బదులుగా ఎంబీఏలో సీటు వచ్చింది. ఎంబీఏ చేయడం ఇష్టం లేక ఆగి పోయాను. తర్వాత నా గురి మళ్ళీ యూపీఎస్సీ వైపు మళ్ళింది. దేవుని నుంచి దూరంగా స్వంత నిర్ణయాల కారణంగా హైదరాబాద్‌లో రూమ్ తీసుకున్నాను. యూపీఎస్సీకి పూర్తి టైం ఇచ్చాను.

## మళ్ళీ దేవుని చొరవ

యూపీఎస్సీకి ప్రిపేర్ అవుతున్నప్పుడు, నాకు టైఫాయిడ్ రావడంతో రెండు నెలలకు పైగా బెడ్ రెస్ట్‌లో ఉండవలసి వచ్చింది. తర్వాత, ఇంటి దగ్గరే ఉంటూ ఒక స్కూల్‌లో పని చేస్తూనే యూపీఎస్సీకి ప్రిపేర్ అవుతున్నా నాకింకా గ్రహింపు రాలేదు. ఒక రోజు నాకు బైక్ యాక్సిడెంట్ అయినప్పుడు నా జీవితంలోని గందరగోళాన్ని అర్థం చేసుకున్నాను.

## సంపూర్ణ విధేయత

యాక్సిడెంట్ వల్ల నేను నా నిర్ణయాలను గుర్తు

చేసుకొని ప్రభువుతో నిబంధన చేసుకున్నా. నాకు ఎంటెక్ మరియు పీహెచ్‌డీకి నార్త్ ఇండియాలో ఓపెనింగ్ ఇస్తే పూర్తిగా నార్త్ ఇండియాలో నీ కోసం సేవ చేస్తానని అప్పటి నుండి పూర్ణ హృదయంతో గేట్ ఎగ్జామ్ కోసం ప్రిపేర్ అయ్యాను కానీ నేను ముందే పంజాబ్ యూనివర్సిటీలో ఎంటెక్‌కు అప్లై చేశాను. కోవిడ్ -19 వల్ల ఎగ్జామ్ పోస్ట్‌పోన్ అయింది. అయితే, తర్వాత మెరిట్‌లో నేను సెలెక్ట్ అయ్యాను. దీని ద్వారా ప్రభువు నా జీవితంలో తన చిత్తాన్ని జరిగించాడు.

### నిర్ణయానికి కట్టుబడి ఉండడానికి తోడ్పడిన పరిస్థితులు

నేను నార్త్ ఇండియాలో కొనసాగడానికి కారణం నాకు యాక్సిడెంట్ అయినప్పుడు నేను తీసుకున్న నిర్ణయం. నేను చండీగఢ్‌కు వచ్చినప్పుడు అక్కడ ఒక్క స్టూడెంట్ మాత్రమే ఉన్నాడు. దాంతో నార్త్ ఇండియాలో ఉండాల్సిన అవసరం మరింత స్పష్టంగా కన్పించింది.

నాకైతే నార్త్ ఇండియా కల్చర్, మా కమ్యూనిటీ కల్చర్ చాలా వరకు ఒకేలాగా ఉండడం, నన్ను అందరూ అంగీకరించడం, ఇక్కడి వాతావరణం నా ఆరోగ్యానికి అనుకూలించడంతో నార్త్ ఇండియాలో ఉండగలిగాను.

### క్రొత్త సంస్కృతికి సర్దుబాటు

చండీగఢ్‌లో ఎక్కువగా వెస్ట్రన్ కల్చర్ ఫాలో అవుతారు. అమ్మాయిలు, అబ్బాయిలు కలిసి కూర్చోడం, షేక్ హ్యాండ్ ఇవ్వడం, ఫోన్ కాల్స్ చేయడం, చాటింగ్ చేయడం ఇక్కడ సర్వ సాధారణం. క్రొత్తలో నాకు ఇదంతా పెద్ద ఛాలెంజ్‌గా అనిపించింది.

### ఒంటరితనం

హాస్టల్‌లో ఎక్కువ సమయం ఒంటరిగా అనిపించేది. ఎవరు మాట్లాడరు. మొదట్లో లాంగ్వేజ్ సమస్యగా ఉండేది. ఒంటరితనం నుండి బయటపడేందుకు ఎక్కువగా బైబిల్ చదవడం, సాంగ్స్ వినడం, ప్రార్థించేవాడిని. శనివారం, ఆదివారం మినిస్ట్రీకి టైం ఇచ్చేవాడిని. ప్రతి శనివారం ఫెలోషిప్ కోసం టెంట్ మేకర్స్‌గా ఉన్న అన్న వాళ్ళ ఇంటికి వెళ్ళేవాడిని.

### మినిస్ట్రీలో సవాళ్ళు

మనం క్రైస్తవులమని తెలిస్తే చాలు, ప్రతి ఒక్కరూ ఎక్కువగా గమనిస్తారు, దూరం పెడతారు. చాలా ప్రశ్నలు అడిగేవారు. నేను అలాంటి పరిస్థితులలో నా టెస్టిమోని, మా ఫ్యామిలీ టెస్టిమోని షేర్ చేసేవాడిని. ఫ్రెండ్స్‌తో ఎక్కువగా గ్రూప్ డిస్కషన్స్ జరిగేవి. వాళ్ళతో క్రిస్టియన్ డాక్ట్రిన్స్ పంచుకునేవాడిని.

పర్సనల్ ఇవాంజలిజం చేయడానికి ఎన్నో అడ్డంకులు ఉన్నా దేవుడు నాకు అవకాశాలు ఇచ్చాడు. ఆత్మీయ జీవితంలో ఎక్కువ డ్రైనెస్ ఉండేది. ఫెలోషిప్ దొరకడం కూడా కష్టంగా ఉండేది.

### ముందడుగులు

ఎంటెక్ ఫైనల్ ఇయర్‌లో ఉన్నప్పుడు నేను యూజీసీ నెట్‌కి ప్రిపేర్ అవడం ప్రారంభించాను. కానీ యూజీసీ నెట్‌కి క్వాలిఫై అవ్వలేదు. సమయం వృధా కాకుండా ఉద్యోగం కోసం వెతకడం మొదలుపెట్టాను. ప్రభు కృపను బట్టి నా ఎంటెక్ వైవా అవ్వగానే చండీగఢ్‌లోని ఒక ప్రైవేటు యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా జాబ్ వచ్చింది. టెంట్ మేకర్‌గా ఉంటూ పరిచర్యలో ఇన్వాల్వ్ అయ్యేవాడిని. దానితోపాటు పీహెచ్‌డీ కోసం ప్రయత్నిస్తూ ఉండేవాడిని.

పీహెచ్‌డీ కోసం ఐఐటి మండికి రెండుసార్లు, ఐఐటి జమ్ముకి ఒకసారి ఇంటర్వ్యూకి వెళ్ళాను. ప్రభువు కృపను బట్టి ఐఐటి జమ్ములో పీహెచ్‌డికి సెలెక్ట్ అయ్యాను. దేవుడు నా నిర్ణయాలను ఆశీర్వదించి, తన చిత్తంలో ఎంటెక్‌లో చేయడం, జాబ్ చేయడం, ఇప్పుడు జమ్ములో పీహెచ్‌డీ చేయడానికి సహాయం చేస్తున్నాడు. నా చిన్న నిర్ణయాలు, త్యాగాలకు ప్రతిఫలంగా జీవితంలో దేవుని ఆశీర్వాదం చూశాను.

– **భూక్యా నవీన్ రాథోడ్,**
**ఐఐటి జమ్ము**

\+ + + + + + + + +

## మార్చి '24 పజిల్ హెూషేయ గ్రంథము (7-8 అధ్యాయాలు)

**జవాబులు:**

1. శిక్షింతును 2. చిక్కుబడి యున్నారు. 3. అన్యజనులలో 4. నిబంధన. 5. విసర్జించి 6. సాక్ష్యము 7. సన్మార్గమును 8. బలిపీఠములు 9. ఎఫ్రాయిము 10. అధిపతులుగల 11. తమకే నగరులను కట్టించుకొని 12. అన్యజనులతో 13. బుద్ధిలేని పిరికి గుండెగల 14. తాము పలికిన గర్వపు మాటలలో 15. అబద్ధములు

విజేత: **బి.మౌనిక, ఓయూ, మహేశ్వరి, స్టడీ సెంటర్**

# కన్వర్సేషనల్ ఇవాంజలిజం

"సౌవార్తీకరణ అంటే ఒక బిచ్చగాడు మరొక బిచ్చగాడికి రొట్టె ఎక్కడ దొరుకుతుందో చెప్పడం" అని డి.టి.నైల్స్ అంటాడు.

యుఇఎస్ఐ ఒక విద్యార్థి ఉద్యమం. విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు వారి విశ్వాసాన్ని గురించి సాక్ష్యమిచ్చేలా చేయడమే దీని లక్ష్యం. అంతేకాకుండా, ప్రతి ఇయు విద్యార్థి తన తోటి విద్యార్థులకు ఒక 'మిషనరీ'గా ఉండాలని సవాలు చేయబడతాడు. అపొస్తలుల కార్యములు 1:8 లో పేర్కొన్నట్లుగా, మనమున్న పట్టణం (మన యెరూషలేం) నుండి మనం కలుసుకునే ప్రతి విద్యార్థికి ఆయన సాక్షులుగా ఉండడమే యుఇయస్ఐ లక్ష్యం (అపో. కార్య 1:8). ఈ మిషన్‌లో చురుకుగా పాల్గొనడం ద్వారా, యుఇఎస్ఐ యొక్క మొదటి లక్ష్యాన్ని సమర్థవంతంగా నెరవేరుస్తాం.

### సువార్తను పంచుకోవడంలో ఎదురయ్యే సవాళ్ళు

కాలం మారుతున్న కొద్దీ, ప్రతి తరం సాంప్రదాయ పరిచర్య పద్ధతులను సవాలు చేసే కొత్త సంస్కృతిని తీసుకువస్తుంది.

పోస్ట్ మోడరన్ సంస్కృతి పెరుగుదలతో సువార్త ప్రకటించడం మరింత కష్టంగా మారింది. కొత్త తరాన్ని సమర్థవంతంగా చేరుకోవడానికి, సువార్త ప్రచారానికి వినూత్న పద్ధతులు చాలా అవసరం. బైబిలో "ఇశ్శాఖారీయులు సమయోచిత జ్ఞానము కలిగి ఇశ్రాయేలీయులు చేయతగినదేదో దాని నెరిగియున్న అధిపతులు" వారు జీవించిన కాలాన్ని అర్థం చేసుకుని స్పందించినట్లుగా, మనం కూడా ఎప్పటికప్పుడు మారుతున్న ప్రపంచంలో సువార్తను సమర్థవంతంగా పంచుకోవడానికి మన వ్యూహాలను అభివృద్ధి చేసుకోవాలి (1 దిన 12:32).

1. ప్రీ-మోడరన్ తరం, విశ్వాసం పైన అధికారాన్ని పవిత్ర పుస్తకాలలో నుండి పొందింది.
2. మోడరన్ తరం, వాస్తవాలు, సైన్స్ మరియు సాక్ష్యాలపై దృష్టి పెట్టింది.
3. పోస్ట్ మోడరన్ తరం భావోద్వేగ, వ్యక్తిగత, సామాజిక దృక్పథాలకు ప్రాధాన్యత ఇస్తుంది.

ప్రతి తరం తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి తమదైన ప్రత్యేకమైన విధానం కలిగి, తదనుగుణంగా వారి నమ్మకాలు మరియు విలువలను రూపొందించుకుంటుంది.

"ఈ రోజు చర్చిలను వేధిస్తున్న సమస్య ఏమిటంటే, 1950ల నాటి పాత పద్ధతులపై ఆధారపడపడం. అవి పోస్ట్ మోడరన్ తరాన్ని గెలవడానికి సరిపోవడం లేదు" అని రిక్ వారెన్ అన్నాడు.

నేడు తరం వివరణల కంటే అనుభవాలను ఎక్కువగా కోరుకుంటున్నారు. సమర్థవంతంగా ప్రజలకు చేరువ కావాలంటే మన ఆలోచనా విధానాన్ని, పద్ధతులను మార్చుకోవాలి. సందేశకులు తగిన శిక్షణ పొందాలి. ఇది మన యజమాని అయిన దేవునికి లోబడే ఇతరులతో కనెక్ట్ అవ్వడానికి సహాయపడుతుంది.

### కన్వర్సేషనల్ ఇవాంజలిజం

కన్వర్సేషనల్ ఇవాంజలిజం అనేది సహజమైన మరియు ఆకర్షణీయమైన రీతిలో మన విశ్వాసాన్ని పంచుకోవడానికి ఒక శక్తివంతమైన సాధనం. కొలొస్స 4:5-6 ప్రకారం, "ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తరమియ్య వలెనో అది మీరు తెలిసికొనుటకై మీ సంభాషణ ఉప్పు వేసినట్టు ఎల్లప్పుడు రుచిగలదిగాను కృపాసహితముగాను ఉండనియ్యుడి." బయటి వ్యక్తులతో మనం



ప్రవర్తించే విధానంలో తెలివిగా ఉంటే సువార్త సందేశాన్ని పంచుకోవడానికి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

ప్రాముఖ్యంగా, కన్వర్సేషనల్ ఇవాంజలిజం

యొక్క లక్ష్యం ఒకరినొకరు అంగీకరించడం, అర్థం చేసుకోవడం, సమస్యలకు పరిష్కారాలను అందించడం మరియు వ్యక్తిగత సాక్ష్యాన్ని పంచుకోవడం.

**1. ఇతరులను అంగీకరించి వారిని అర్థం చేసుకోవడం**

జాన్ మాక్స్వెల్ ఇలా అన్నాడు" "మీరు ఇతరుల పట్ల ఎంత శ్రద్ధ వహిస్తున్నారో వారికి తెలియకపోతే ప్రజలు మీకు ఎంత తెలుసనే దాని గురించి పట్టించుకోరు". యేసు తన సమయంలో మూడింట ఒక వంతు వ్యక్తులతో మరియు మూడింట రెండు వంతుల సమయం, వ్యభిచార స్త్రీ (యోహాను 8) సమరయ స్త్రీ (యోహాను 4) నికోదేము (యోహాను 3) పొట్టి జక్కయ్య (లూకా 19) లాంటి వ్యక్తుల సమూహంతో గడిపాడు. మనం దేవుని గురించి ప్రజలతో మాట్లాడే ముందు, మనం మొదట దేవునితో ప్రజల గురించి మాట్లాడాలి. మన సంభాషణ ఎల్లప్పుడూ సాధారణమైన వాటితో మొదలై వివరాలలోకి వెళ్లాలి.

**సాధారణ సంభాషణ**

సాధారణ సంభాషణలో పాల్గొనడం అంటే ఒకరి జీవితంలోకి తొంగిచూసి వారిని తెలుసుకోవడం మరియు అర్థం చేసుకోవడం.

**ఆధ్యాత్మిక సంభాషణ**

ఆధ్యాత్మిక సంభాషణ అంటే కిటికీ అవతలి వైపు ఏమి ఉందో చూసినట్లే, మరొక జీవితంలోని ఆధ్యాత్మిక అంశాల గురించి లోతుగా మాట్లాడడానికి అనుమతి పొందడం.

**సువార్త సంభాషణ**

సువార్త సంభాషణ విషయానికి వస్తే, మానవ జీవితంలోని సవాళ్లు మరియు పోరాటాలకు యేసు అంతిమ పరిష్కారం అని తెలియజేయడంపై దృష్టి కేంద్రీకరించడం.

**2. సమస్యలు మరియు పరిష్కారాలను గుర్తించడం**

పోస్ట్ మోడరన్ తరం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో ఒకటి గాయపడిన హృదయం. అందుకు కారణం ప్రేమించబడకపోవడం, నిర్లక్ష్యం చేయబడడం, మరియు ఒంటరితనానికి గురవ్వడం. ఈ వ్యక్తులు తార్కిక వాదనల కంటే ప్రేమకు ఎక్కువ స్పందించే అవకాశముంది. కాబట్టి వారి మనస్తత్వానికి తగ్గట్టుగా వారిని సంప్రదించడం చాలా ముఖ్యం.

కొంతమంది విద్యార్థులు వాస్తవికత కోసం ఆకలితో ఉన్నట్లుగా మనస్సులో గందరగోళానికి ఉన్నారు. వారు, వ్యక్తిగత ప్రాధాన్యతలు, అభిప్రాయాల ఆధారంగా వాస్తవికతను నిర్వచిస్తారు. కాబట్టి, మన సువార్త ప్రకటన, ప్రదర్శన రానున్న తరం యొక్క హృదయాలను, మనస్సులను ప్రభావితం చేసేవిగా ఉండడం చాలా ముఖ్యం.

అనేకమంది యౌవనులు సాతాను అందించే వాటి పట్ల ఆకర్షితులయ్యి, యేసు అందించే ప్రేమను, జీవితాన్ని ఎందుకు విస్మరిస్తున్నారు? బహుశా ఈ అద్భుతమైన "సువార్త" చాలా చప్పగా మరియు రసహీనమైన రీతిలో అందించబడడమే కారణం కావచ్చు.

**3. సాక్ష్యాన్ని పంచుకోవడం**

సువార్తను ఇతరులతో పంచుకోవడానికి జీవనశైలి సువార్త ప్రభావవంతమైన మార్గం. దేవుని సందేశాన్ని ఇతరులతో పంచుకునే ముందు, వారి కోసం ప్రార్థించడం చాలా ముఖ్యం. ఆధ్యాత్మిక సంభాషణలలో, వారి అనుభవాలను, జీవిత కథలను విన్న తర్వాత మన స్వంత అనుభవాలను పంచుకోవడం, ఆపై యేసు కథను పంచుకోవడం చాలా ముఖ్యం. ఈ విధానాన్ని అనుసరించడం ద్వారా, ప్రజలు సువార్త పట్ల సానుకూలంగా స్పందించే అవకాశముంది. పరిశుద్ధాత్మ నడిపింపుతో యేసుక్రీస్తు గురించి ఇచ్చిన ఏ సాక్ష్యమైనా, మరియు ఫలితం కోసం దేవునిపై ఆధారపడితే అది విజయవంతమైన సాక్ష్యంగా పరిగణించబడుతుంది. **పోస్ట్ మోడరన్ విద్యార్థులను సమర్థవంతంగా గెలవాలంటే, మన సువార్త నమూనా ఈ క్రింది విధంగా ఉండాలి.**

- ✦ సువార్త ప్రచారానికి మోనోలాగ్ ప్రెజెంటేషన్ కంటే సంభాషణకు ప్రాధాన్యతనివ్వాలి.
- ✦ శీఘ్ర ఫలితాలను కోరుకోవడం కంటే పరివర్తనలో మార్పు తీసుకువచ్చే ప్రక్రియలపై దృష్టి పెట్టాలి.
- ✦ ఘర్షణ వాదనలకు దిగకుండా సంబంధిత అంశాలను వారధులుగా ఉపయోగించుకోవాలి
- ✦ దేవుని కోసం వెతుకుతున్న విద్యార్థులతో సున్నితత్వంతో మెలగాలి.
- ✦ సువార్త ప్రకటనకు, క్రీస్తు శరీధారణకు సంబంధించిన దృశ్య, వాస్తవిక అంశాలను ఉపయోగించుకోవాలి.


ఈ సూత్రాల ద్వారా, పోస్ట్ మోడరన్ వ్యక్తులను యేసుతో లోతైన సంబంధానికి నడిపించవచ్చు.

**Reference:**

Why conversations, not confrontations journal by Mr. Michael carino.

– డి. సుధాకర్, రీజినల్ స్టాఫ్, నల్గొండ

# ఓటెందుకు వేయాలి?



ఉదయం 6 గంటలు! సాల్మన్ ఇంట్లో కాలింగ్ బెల్ మోగింది. ఇంత ఉదయాన్నే ఎవరొచ్చారబ్బా అని అనుకొంటూనే తలుపు తీయడానికి వెళ్ళాడు సాల్మన్. తలుపు తెరిచి చూస్తే జానీ అనే ఇయు విద్యార్థి. చేతిలో స్వీట్ బాక్స్ పట్టుకుని నిలబడి ఉన్నాడు. 'ప్రైజ్ ది లార్డ్ అన్నా' అంటూ స్వీట్ బాక్స్ తెరిచి ముందుకు చాపాడు. 'ముందు లోపలికిరా తమ్ముడూ' అని సాల్మన్ జానీని లోపలి తీసుకెళ్ళాడు. ఇద్దరూ కూర్చున్నాక, 'ఇప్పుడు చెప్పు తమ్ముడు ఏంటి విశేషం!' అని అడిగాడు. 'ఇవాళ నా పుట్టిన రోజన్నా అందుకే స్వీట్ ఇద్దామని వచ్చాను. ఇవాళ్టితో నాకు 20 సంవత్సరాలు నిండాయని' ఉత్సాహంగా చెప్పాడు జానీ. 'చాలా సంతోషం తమ్ముడూ, పుట్టిన రోజు శుభాకాంక్షలు అంటూ ఎస్తేర్ ఒకసారి ఇలా రామ్మా అని కేకేశాడు'. ఎస్తేర్ అక్క వచ్చి తాను కూడా శుభాకాంక్షలు చెప్పి 'టిఫిన్ చేసి వెళ్ళమని' చెప్పి లోపలికి వెళ్ళింది.

తర్వాత ఇద్దరూ జానీ కుటుంబం, ఆత్మీయ జీవితం, చదువు గురించి అనేక విషయాలు మాట్లాడుకున్నారు. ఈలోపు ఎస్తేర్ అక్క ఇద్దరికీ టిఫిన్ తీసుకొని వచ్చింది. ఇద్దరూ టిఫిన్ చేశాక ప్రస్తుతం దేశంలో జరుగుతున్న అనేక విషయాలతోపాటు ఎన్నికల ప్రస్తావన కూడా వచ్చింది. జానీకి 20 సంవత్సరాలు నిండాయన్న విషయం గుర్తుకొచ్చి 'తమ్ముడూ నీవు మొదటి సారి ఓటేయబోతున్నావు! కంగ్రాచ్యులేషన్స్' అని చెప్పాడు. 'లేదన్నా నేను ఓటువేయడానికి వెళ్ళడం లేదు, ఎందుకంటే ఈ మురికి రాజకీయాల్ని విశ్వాసులమైన మనం పట్టించుకోకూడదు, ఆ మలినాన్ని మనం అంటించుకోకూడదంటే ఎలక్షన్స్‌కి దూరంగా ఉండాలి. పైగా రోమా 13:1లో "ఏలయనగా దేవునివలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు; ఉన్న అధికారములు దేవుని వలననే నియమింపబడి యున్నవి" అని రాయబడి ఉంది, దాని అర్థం ప్రభుత్వాలను నిర్ణయించేది మనం కాదు కాబట్టి ఓటు వేయకూడదని' అనుకొంటున్నాను అన్నాడు. 'అయ్యో! జానీ, అవగాహన రాహిత్యం వలన ఇలాంటి నిర్ణయం తీసుకొన్నావు. ఇవాళ కాలేజీకి సెలవే గదా, లంచ్ కూడా మా ఇంట్లోనే చేద్దాం. నీకు ఎలక్షన్స్, ఓటు హక్కు లాంటి విషయాల మీద అవగాహన కలిగించాలి. ఇది ఇప్పుడు నీకు చాలా అవసరమని' సోలమన్ చెప్పడం మొదలు పెట్టాడు.

## ప్రజాస్వామ్యానికి ఓటే పునాది

ప్రజాస్వామ్యానికి ఓటే పునాది. ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుంది. స్వాతంత్ర్యానికి ముందు భారతదేశంలో కేవలం 13% మందికి మాత్రమే ఓటు హక్కు కల్పించారు. డా॥బి.ఆర్. అంబేద్కర్ 1928లో సైమన్ కమీషన్ ముందు హాజరైనప్పుడు అందరికీ ఓటు హక్కు కల్పించమని వారిపైన ఒత్తిడి తీసుకొని వచ్చాడు. ఓటు హక్కు అందరికీ కల్పించాలనే వాదనకు, స్త్రీలకు సమాన హక్కులు కల్పించాలనే వాదనకు మూలం మోతీలాల్ నెహ్రూ సమర్పించిన రిపోర్ట్. అయితే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జనవరి 26, 1950లో కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా దేశంలో నివసిస్తూ 21

సంవత్సరాలు నిండిన పౌరులు అందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కును కల్పించింది. ఓట్లు వేసిన వ్యక్తులను 'ఓటర్లు' అని పిలుస్తారు. భారత రాజ్యాంగంలోని 61వ సవరణ రాజ్యాంగ చట్టం 1988 ద్వారా, లోక్‌సభ మరియు రాష్ట్ర శాసన సభలకు ఎన్నికల కోసం ఓటింగ్ వయసును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించారు.

### ఓటు వేయడం మన బాధ్యత

అధికారంలో ఉన్న పార్టీని అధికారం నుంచి దించడానికి లేదా కొనసాగించడానికి లేదా అధికారంలో లేని పార్టీని అధికారంలోనికి తీసుకొని రావడానికి ప్రజలకు ఓటు అనే రాజ్యాంగ హక్కు ఉన్నందున ప్రజలను రాజకీయ సార్వభౌమాధికారులని పిలుస్తారు.

ఓటు వేయటం కేవలం రాజ్యాంగ హక్కు మాత్రమే కాదు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి యొక్క గురుతర బాధ్యత కూడా. ఇది దేవుడు నీకు ఇచ్చిన అవకాశం, బాధ్యత. అల్పసంఖ్యాక వర్గాలకి (క్రైస్తవులకు, ముస్లింలకు), షెడ్యూలు కులాల వారికి, షెడ్యూలు తెగలవారికి, స్త్రీలకు, సమాన హక్కులకు గ్యారెంటీ లాగా ఓటు హక్కు నిలుస్తుంది. ఎలక్షన్స్, ఓటు హక్కు లాంటి విషయాల మీద అవగాహన కలిగించడానికి కేంద్ర ప్రభుత్వం జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా ప్రకటించింది. అంతేకాదు అందరూ ఓటు వేయాలనే ఉద్దేశంతో ఎలక్షన్స్ జరిగే రోజును సెలవు దినంగా కూడా ప్రకటించింది.

ఓటు వేస్తే నీకు నచ్చిన వారిని నీవు ఎన్నుకున్నట్లు. వేయకపోతే ఆటోమ్యాటిక్‌గా గెలిచిన వారికి నీవు ఓటు వేసినట్లవుతుంది. అందుకే ఓటు వేయడం ప్రతి ఒక్కరి కనీసపు బాధ్యత. ప్రపంచంలో నీవు ఎక్కడవున్నా, నీకు ఓటు ఎక్కడ ఉంటే ఆ ఊరికి వెళ్ళి ఓటు వేయాలి. నీవు వేసే ఓటు నిన్ను మాత్రమే కాదు, ఆ నియోజకవర్గ ప్రజలను, ఆ రాష్ట్ర ప్రజలను, దేశ ప్రజలను ప్రభావితం చేస్తుంది. 4 సంవత్సరాల క్రితం అమెరికాలో జరిగిన ఎన్నికలలో ప్రతి 5 మందిలో ఇద్దరు క్రైస్తవులు ఆ హక్కును లైట్‌గా తీసుకొని ఓటు వేయలేదు. క్రైస్తవులలో 5 మందిలో ఒకరు ఓటు నమోదు చేసుకోలేదు. దీనివలన అక్కడ దేవుని మీద విశ్వాసం లేని వారు అధికారంలోకి వచ్చారు. కాబట్టి ఇక్కడ 18 సంవత్సరాలు నిండిన ప్రతి క్రైస్తవుడు ఓటును నమోదు చేసుకోవాలి, ఎలక్షన్‌లో తప్పకుండా ఓటు వేయాలి.

### నోటా ఓటింగ్

నీకు ఎవరూ నచ్చకపోతే నోటాకు (నన్ ఆఫ్ ద అబౌవ్) ఓటు వేసే అవకాశం 2014 ఎన్నికల నుంచి అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రభుత్వం ఈవియం మెషిన్స్‌లో అభ్యర్థుల పేర్లు, గుర్తులతో పాటు నోటాను కూడా ఏర్పాటు చేసింది. ఓటరు ఈ బటన్ నొక్కితే ఓటు హక్కును వినియోగించుకున్నట్లే. కానీ నోటాకు మెజారిటీ ఓట్లు వచ్చినప్పటికీ మళ్ళీ ఎలక్షన్ జరపకుండా ఉన్న అభ్యర్థులలో ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే వారిని విజేతలుగా ప్రకటిస్తున్నారు.

### ఓట్ ఫ్రమ్ హోం

2023 కర్ణాటక శాసనసభ ఎన్నికల నుంచి కొత్తగా ఓట్ ఫ్రం హోం విధానాన్ని అమలు చేశారు. ఈ విధానంలో 80 ఏళ్ళు పైబడిన వృద్ధులు దివ్యాంగులు తమ ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయం కల్పించారు. అయితే, ముందస్తుగా సదరు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలలో ఈ తరహాలో 28,057 మంది తమ ఓటు హక్కును బ్యాలెట్ ద్వారా వినియోగించుకొన్నారు. కాబట్టి మీ ఇంట్లో 80 సంవత్సరాలు నిండిన వృద్ధులు ఉంటే వారికి ఈ సదుపాయం గురించి వివరించి వారు కూడా ఓటు హక్కును వినియోగించుకొనేలా చేయవచ్చు.

### టెండర్ ఓటు / ఛాలెంజ్ ఓటు

దొంగ ఓట్ల వల్ల లేక ఇతర కారణాలతో మన ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి వచ్చినప్పుడు తిరిగి దాన్ని పొందే హక్కును భారత ఎన్నికల సంఘం 1961లో తీసుకొచ్చిన సెక్షన్ 49(పి) అవకాశం కల్పిస్తోంది. దీని ద్వారా ఓటు పొందాలనుకొనే వారు ముందుగా ప్రిసైడింగ్ అధికారిని కలవాలి. ఓటు కోల్పోయిన వ్యక్తి తానే అని ఆయన ముందు నిరూపించుకోవాలి. దీనికోసం ఓటర్ గుర్తింపు కార్డు, ఇతర గుర్తింపు పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అలాగే ఎన్నారైలు అయితే పాస్‌పోర్ట్ చూపించాలి. ప్రిసైడింగ్ అధికారి ఇచ్చే ఫామ్ 17(బీ) పూర్తి చేసి టెండర్ బ్యాలెట్ పేపర్‌ను పొందాలి. ప్రత్యేక కవరులో ఈ ఓటును భద్రపరిచి కౌంటింగ్ కేంద్రానికి పంపిస్తారు. సెక్షన్ 49(పీ) ద్వారా పొందే ఓటు హక్కును టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు అంటారు.

### ప్రాక్సీ ఓటు

ప్రాక్సీ ఓటు అనేది తమకు బదులుగా ఇతరులను పంపి ఓటు వేయడం. పోలీసు, రక్షణ శాఖల్లోని ఇంటెలిజెన్స్, గూఢచారి సిబ్బంది తమ

ఓటుహక్కును వినియోగించు కోవడానికి ఈ అవకాశం కల్పించారు. 2003లో, తమ తరపున ఓటు వేయడానికి ప్రాక్సీ నియమించుకోవడానికి వీలుగా భారతదేశ ప్రజా ప్రతినిధి చట్టం సవరించారు.

**బైబిల్ ఏమి చెబుతోంది**

బైబిల్ మన నాయకుల కోసం ప్రార్థించమని చెబుతోంది (1 తిమో 2:1-4). రాజకీయాలు మన నాయకత్వ ఎంపికలపై దేవుడు అసంతృప్తి చెందాడని చెబుతోంది (హోషేయ 8:4). భూమిపై చాలా బాధలు దైవభక్తి లేని నాయకత్వం వల్లనే వస్తాయని చెబుతోంది (సామెతలు 28:12). ప్రభువు ఆజ్ఞలకు విరుద్ధంగా ఉంటే తప్ప చట్టబద్ధమైన నియమాలన్నీ పాటించాలని బైబిల్ క్రైస్తవులకు సూచనలు ఇస్తుంది (అపొ.కా. 5: 27-29; రోమా 13:1-7).

ఓటు వేయడం అనేది దైవిక ప్రభుత్వాన్ని ప్రోత్సహించడానికి, రక్షించడానికి, సంరక్షించడానికి ఒక అవకాశం. ఈ అవకాశాన్ని దాటవేయడం అంటే క్రీస్తు నామాన్ని దిగజార్చే వారిని మన జీవితాల్లోకి అనుమతించడమే. మనం ఎన్నుకొనే నాయకులు మన స్వేచ్ఛపై గొప్ప ప్రభావాన్ని చూపుతారు. వారు మన ఆరాధన, సువార్తను వ్యాప్తి చేసే హక్కును కాపాడడానికి ఎంచుకోవచ్చు లేదా వారు ఆ హక్కులను పరిమితం చేయవచ్చు. కాబట్టి ఎవరికి ఓటు వేయాలో జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలి. క్రైస్తవులుగా, పౌర కర్తవ్యాలను నెరవేర్చడానికి మనం నిలబడి మన ఆజ్ఞను పాటించాలి (మత్తయి 22:21).

**ఎలాంటి వారికి ఓటు వేయాలి?**

క్రైస్తవ సూత్రాలను, నైతికతను ప్రోత్సహించే నాయకులకు ఓటు వేయడం ప్రతి క్రైస్తవుడి కర్తవ్యం, బాధ్యత. కొన్ని విషయాలలో దేవుడు నీ ద్వారా తన స్వారభౌమ అధికారాన్ని చెలాయిస్తాడు, అధికారంలోకి ఎవరు రావాలనేది నీకు ఇవ్వబడిన ఓటు హక్కు ద్వారా నిర్ణయిస్తాడు. నేటి రాజకీయాలలో ఎవ్వరూ నీతిమంతులు, పరిపూర్ణులుగా కనబడరు. పోటీలోవున్న అభ్యర్థులలో ఎవరు మంచివారు, యోగ్యులు, సమాజానికి మేలు చేసే వారెవరో ఆలోచించి ఎంపిక చేసుకోవాలి.

**ప్రలోభాలు**

దేశ, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించడానికి ఓటు ఉపయోగపడుతుంది. డబ్బుకు, చర్చి నిర్మాణానికి ఇచ్చే నగదుకు ఆశపడి, ప్రోత్సాహాలకు, సిలువ ఆకారంలో ఉన్న ఉచిత బహుమతులకు, ఓటు అమ్ముకోకుండా ఓటుహక్కు వినియోగించుకోవాలి. చట్టప్రకారం ఎన్నికలలో ఉచిత బహుమతులు తీసుకోవడం లేదా ఇవ్వడం నేరం. ఇలాంటి ప్రలోభాలకు లోబడకుండా ఇతరులను క్రైస్తవులు చైతన్యం చేయాలి. ఇలాంటి దుష్ప్రవర్తనకు సంబంధించిన సంఘటనలను మీరు చూసినట్లయితే, హెల్ప్ లైన్ నంబర్ 1950కి ఫోన్ చేసి చెప్పాలి లేదా CVIGIL యాప్ ద్వారా తెలియజేయాలి. దేవుడు మనలను నైతిక వ్యక్తులుగా సృష్టించాడు కాబట్టి మనం నైతిక ఓటర్లుగా మెలగాలి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో మన వంతు పాత్రను పోషించాలి.

**ప్రభుత్వ ఉద్యోగులు**

ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తన నిష్పక్షపాతంగా ఉండాలి. ఏ రాజకీయ పార్టీకీ, అభ్యర్థికీ, అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే సందేహాలు, ఆరోపణలకు ఆస్కారమివ్వకూడదు. ఉద్యోగులు రాజకీయ పార్టీలు నిర్వహించే కార్యక్రమంలో పాల్గన్నా, పార్టీల నుంచి ప్రయోజనం, బహుమతి పొందినా, అనుచితంగా ప్రభావితం చేసేందుకు ప్రయత్నించినా అది ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధం. నిబంధనలు ఉల్లంఘించిన ప్రభుత్వోద్యోగుల పై ఐపీసీ సెక్షన్ 171, 123తో పాటు ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 134, 134ఏ సెక్షన్స్ కింద చట్టపరమైన, క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు. కాబట్టి, విశ్వాసులైన ప్రభుత్వ ఉద్యోగులు జాగ్రత్తగా ఉండాలి. ఆఫీసుల్లో పనిచేసేవారు, కళాశాలలో పని చేసేవారు రాజకీయాలు, రాజకీయ నాయకులు, ఎలక్షన్స్‌లో ఎవరు గెలుస్తారనే వాటి గూర్చి వాదనలు పెట్టుకోకూడదు. వాటి గురించి ప్రస్తావన సహోద్యోగులు తీసుకువచ్చినా ఆ చర్చ నుంచి తప్పించుకొని వెళ్ళాలి.

**ముగింపు**

'జానీ అర్థమైందా, ఎవరు ప్రభుత్వంలోనికి రావాలనే నిర్ణయాన్ని దేవుడు నీ చేతిలో పెట్టాడు. దాన్ని సద్వినియోగం చేసుకోకపోతే మనం ఆయనకు అవిధేయత చూపినవారం అవుతాము. కాబట్టి తప్పకుండా ఓటు వేయడానికి వెళ్తావు కదా' అని అన్నాడు సాల్మన్. 'అవునన్నా తప్పకుండా ఓటు వేస్తాను'. సరే జానీ చిన్న ప్రార్థన చేసుకొని భోజనం చేద్దాం అంటూ సంభాషణ ముగించారు.

**- డా. వైవిఆర్ ప్రసన్న కుమార్, సూర్యాపేట**




# అర్ధరాత్రి చిరుతిళ్లు

అర్ధరాత్రి కాగనే, లావణ్యకు విపరీతమైన ఆకలి వేస్తుంది. ఆకలి తట్టుకోలేక చిప్స్, ఫ్రైడ్స్ తినేస్తూ ఉంటుంది. అలా తినకపోతే కడుపు ఆకలిగా అనిపించి నిద్ర కూడా పట్టదు.

అర్ధరాత్రి చిప్స్, ఫ్రైస్ తినడం ఆరోగ్యకరం కాదని లావణ్యకు తెలుసు, కానీ ఆమె ఆకలిని భరించలేక ఉప్పగా ఉండే చిరుతిండిని తినేస్తుంటుంది. ఎప్పటికప్పుడు తినకూడదు అనుకుంటునే, కడుపు నింపుకోవడానికి ఏదొకటి తింటుంది.

నేటి టీనేజర్లలో ఈ అలవాటు చాలా ఎక్కువగా కన్పిస్తుంది. ఎలాంటి ఆహార నియమాలు పాటించకుండా ఏది పడితే అది తినేస్తున్నారు. దీనివల్ల తక్షణ సమస్యలు తలెత్తకపోయినా, భవిష్యత్తులో దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆహార నిపుణులు చెబుతున్నారు.

## ఆరోగ్యకరమైన నియమావళి అవసరం

మన శరీరం సరైన విధానంలో పని చేయాలంటే ఆరోగ్యవంతమైన నియమ నిబంధనలను కలిగి ఉండాలి. అర్ధరాత్రి కోరికలు బరువు పెరగడానికి మరియు ఊబకాయానికి దారితీస్తాయి, ముఖ్యంగా మనం తినే ఆహారాలలో అవసరమైన పోషకాలు లేనట్లయితే. కార్బోహైడ్రేట్లు మరియు చక్కెర అధికంగా ఉండే తక్కువ పోషకాలు కలిగిన ఆహారాలను పెద్ద మొత్తంలో తీసుకోవడం మన ఆరోగ్యానికి హానికరం.

మన శరీరాలు సంతోషంగా మరియు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడానికి, మన ఆహారంలో ఫైబర్స్, ప్రొటీన్లు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులను చేర్చుకోవడం చాలా ముఖ్యం. సరైన ఆరోగ్యానికి ఈ ముఖ్యమైన పోషకాలు కీలకమైనవి. పోషకాలు అధికంగా ఉండే ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మరియు అనారోగ్యకరమైన ఎంపికల యొక్క అధిక వినియోగాన్ని నివారించి, మన శరీరాలు ఉత్తమంగా పనిచేయడానికి సహకరించగలం.

## రాత్రి వేళలో తీసుకోకూడని చిరుతిళ్లు

### 1. ఫ్రెంచ్ ఫ్రై, బంగాళా దుంప చిప్స్

ఫ్రెంచ్ ఫ్రైస్, బంగాళదుంప చిప్స్ తింటునప్పుడు చాలా టేస్టీగా అనిపించవచ్చు, అయితే ఈ డీప్-ఫ్రైడ్ స్నాక్స్‌లో కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. శరీరం వాటిని జీర్ణం చేసుకోడానికే ఎక్కువ శక్తిని ఖర్చు పెడుతుంది. దీనివల్ల నిద్ర పట్టదు. పైగా, గుండెలో మంటగా ఉంటుంది.

### 2. టీ

పడుకునే ముందు ఒక కప్పు టీ తీసుకుంటే చాలా రిలాక్స్ అవుతామని చాలా మంది నమ్ముతున్నప్పటికీ, అది నిద్రకు ఏమాత్రం మంచిది కాదు. అది గ్రీన్ టీ, లెమన్ టీ లేదా మరే ఇతర రకాలు అయినా, కెఫీన్ కంటెంట్ నిద్రపోయే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది మరియు రాత్రి సమయంలో మూత్ర సమస్యలకు కూడా దారితీయవచ్చు.

### 3. ఐస్ క్రీమ్

రాత్రి వేళల్లో ఐస్ క్రీమ్‌ను ఆశ్వాదించే అలవాటు చాలామందికి ఉంటుంది. ఐస్ క్రీమ్‌లోనూ కొవ్వుల శాతం ఎక్కువ. దీనివల్ల జీర్ణ సమస్యతోపాటు యాసిడ్ రిఫ్లక్షన్ ఏర్పడుతుంది.

### 4. పిజ్జా

మిడ్‌నైట్ పిజ్జా అస్సలు వద్దు. పిజ్జాలో కూడా కొవ్వుల శాతం అధికం. నిద్రకు ముందు వీటిని తిన్నట్లయితే జీర్ణ సమస్య, గుండెల్లో మంట వంటి సమస్యలు వస్తాయి. మెరుగైన జీర్ణక్రియ, ప్రశాంతమైన రాత్రి నిద్రకు తేలికపాటి భోజనం మంచిది.

### 5. చాక్లెట్లు

పడుకునే ముందు చాక్లెట్లు తినడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. దీనివల్ల నిద్ర పట్టదు.

### 6. కార్బొనేటెడ్ కూల్ డ్రింక్స్

రాత్రి వేళ్లల్లో కార్బొనేటెడ్ (జీరో క్యాలరీలు ఉండే డ్రింక్స్) అస్సలు తాగొద్దు. వాటివల్ల జీర్ణక్రియ సమస్యలు వస్తాయి. నిద్రకు భంగం కలుగకుండ ఉండేందుకు నాన్-కార్బొనేటేడ్ పానీయం లేదా నీటిని తాగోచ్చు.

## అర్ధరాత్రి ఆకలిని కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడే హెల్త్ చిట్కాలు

### 1.ప్రోటీన్ రిచ్ డిన్నర్ తీసుకోవాలి

అర్ధరాత్రి ఆకలి వేయకుండా ఉండటానికి డిన్నర్‌లో ప్రోటీన్ రిచ్ ఆహారం తీసుకోవాలి. ఎందుకంటే ప్రోటీన్స్ కడుపుని ఎక్కువ సేపు నిండుగా ఉండేందుకు సహాయపడతాయి. త్వరగా ఆకలి వేయకుండా నియంత్రిస్తాయి. ప్రోటీన్ శరీరానికి ఇంధనంలా పనిచేస్తుంది. ఆకలి కోరికలు ప్రేరేపించే ఇన్సులిన్ క్రాష్‌లను నివారిస్తుంది.

అర్ధరాత్రి ఆకలిగా ఉన్నప్పుడు, తెలివిగా అల్పాహారం తీసుకోవాలి. తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. స్నాక్స్ ప్లేట్లో వేసుకొని తింటే, ఎంత తింటున్నామనే లెక్క ఉంటుంది.

### 2.ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే నట్స్ తీసుకోవాలి

ఆకలి బాధలను తక్షణమే అధికమించడానికి ఎప్పుడైనా, ఎక్కడైనా తినడానికి అనువుగా ఉండే నట్స్ ను ఎంచుకోవాలి. బాదం, పిస్తా, గుమ్మడి గింజల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి.

### 3.వీలైనంత నిద్రపోవాలి

మంచి నిద్ర పోవాలంటే, నిద్రకు ముందే రెండు గంటల ముందు ఆహారం తీసుకోవడం మంచిది. దీనివల్ల జీర్ణ క్రియలు సాఫీగా ఉంటాయి.

### 4.చిన్నచిన్న వ్యాయామాలు చేయాలి

తిన్న తర్వాత నేరుగా బెడ్‌పైకి చేరకుండా కొంతసేపు తేలికపాటి వాకింగ్ వంటి వ్యాయామాలు చేయడం మంచిది.

### 5. శుభ్రంగా ఉండాలి

రోజంతా అలసిన శరీరానికి రాత్రిపూట స్నానం అనేది చాలా రిలాక్స్‌ను ఇస్తుంది. రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని ఇంట్లో స్నానం చేయడం వల్ల ప్రశాంతంగా ఉంటుంది. పడుకునే రూము కూడా నీటుగా, శుభ్రంగా ఉండాలి.

### ముగింపు

మన ఆహారపు అలవాట్లను నియంత్రించలేకపోతే మనలో పుట్టే కామం, దురాశ, ద్వేషం, కోపమును నియంత్రించలేం. గాసిప్ లేదా కలహాల నుండి మన నోటిని అదుపులో ఉంచుకోలేం. మన ఆకలి మనల్ని నియంత్రించకూడదు. బదులుగా మనం నియంత్రించాలి.

సామెతలు 23:21 ప్రకారం, తాగుబోతులు మరియు తిండిబోతులుగా ఉండే వ్యక్తులు తప్పనిసరిగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటారు.

2 కొరింథీయులు 10:5లో, దేవునితో మన సంబంధానికి ఆటంకం కలిగించే ఏవైనా అడ్డంకుల ను పడద్రోసి, ప్రతి ఆలోచన క్రీస్తుకు లోపరచాలని చెప్పబడింది.

కాబట్టి సరైన ఆహారపు అలవాట్లు కలిగి, మన శరీరాలను జాగ్రత్తగా చూసుకోవడం, మంచి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం మరియు దేవుని మహిమ కోసం దానిని ఉపయోగించడం ముఖ్యం.

**- ఎం రాంబాబు, సుచిత**
**నిజామాబాద్**

# My Journey with UESI

"One thing I do know, I was blind but now I see" (John 9:25).

Born in Kazipet, my formative years were spent here. It was during my time studying Intermediate in Hanamkonda that the Gideon ministry distributed New Testament Bibles to all the students, an event that proved pivotal in my spiritual journey. Immersing myself in the Gospels, I felt God's presence profoundly shaping my heart and guiding me towards faith.

## Journey with UESI

My journey with UESI began on September 6th, 1978, when Yadagiri Anna invited me to a gospel retreat at Chapel HNK. It was there that I experienced a transformative encounter with the Lord, and the words of Isaiah 43:1 resonated deeply within me, affirming my identity as His child.

In the initial days, I received invaluable support and mentorship from senior students at REC and local graduates. This guidance was the compass in my spiritual journey, helping me grow and develop my faith.

After being baptized on April 15th, 1979, at Beulah Church, I continued my spiritual journey by attending DTC at Aler in October 1978 and LTC at Nidudavolu in May 1979. These experiences played a significant role in shaping my spiritual growth and deepening my relationship with the Lord.

## Guidence and Support

The impact of Dr. G. Devapaul and his family, particularly their welcoming home environment, left a lasting impression on me. Additionally, Amardev Prasad Anna's guidance proved instrumental in shaping my career path.

In August 1980, I was appointed to Mancherial, where my desire to share Christ's love with students flourished. Over time, through personal outreach and collaboration with fellow believers, we expanded our efforts to include outreach centres across Adilabad District.

## Ministry and Marriage

To draw students closer to the Lord, I opened my room to a few, among whom Mr. M. Diwakar found his faith. In 1983–84, the Lord brought Brothers Mr.Apparao and Mr.T. David to Adilabad District, where we worked tirelessly to reach outreach centres.

Upon my marriage in January 1985, I was blessed with a supportive spouse who shared my passion for hospitality, which further enriched our local ministry. Our journey together has been marked by various challenges and victories, including taking a stand against corruption and adhering to our principles regarding dowry-free marriages for our children, both of which the Lord honoured in remarkable ways.

## Advice for the Younger Generation

For the younger generation, I offer the suggestion to remain steadfast in their faith, trusting in the Lord's guidance and provision. Through prayer, perseverance, and a steadfast commitment to Christian values, they can overcome life's challenges and be agents of positive change in their communities.

Satan is more cunning and will make us occupy ourselves with unnecessary things. So love the Lord, who is always good. Love the word and be disciplined in time.

"With the measure you use, it will be measured to you - and even more" says Lord Jesus Christ (Mark 4:24).

**- B.R.Ravindranath**
**Senior Graduate, Mancherial**

# A DYNAMIC DYNASTY: WARANGAL

## General Information

**Students:** 50,000 (Approx.)
**Colleges:** 100
(Junior colleges: 45, Degree colleges: 20, P.G Colleges: 10, B.Tech. colleges: 3, Polytechnic colleges: 2, Medical colleges: 3, Health university: 1, Ayurvedic Colleges: 3, Veterinary Research Station: 1, Veterinary Colleges: 4, Professional Colleges: 7, Agricultural College: 1)
**EU Students:** (15+8), **Families:** 5
**Single Men:** 4, **Single Women:** 2

## A brief introduction to Warangal

Warangal is the smart city and the second-largest city in Telangana. It is the district headquarters of Warangal district. Significantly, Warangal served as the capital of the Kakatiya Dynasty, which was established in 1163. Interestingly, the monuments left by the Kakatiyas include fortresses, lakes, temples, and stone gateways, which, in the present, have helped the city become a popular tourist attraction. The Kakatiya Kala Thoranam was included in the emblem of Telangana by the state government. It is one of the eleven cities in the country to have been chosen for the Heritage City Development and Augmentation Yojana scheme by the Government of India.

## Challenges

- A strong belief system and idolatry among the students.
- There is a stronghold of addictions among the students: drugs, alcohol, and smoking.



- An attitude of seeking pleasures physically and mentally.
- Establishing ministry among such students became a great challenge.

## Praising Points

- His grace and guidance in the ministry so far.
- His guidance in forming the EU and EGF committees.
- Senior students' active participation.
- Conducted E-Camp, DT Camp, eight Christmas programs, regular EU and EGF Bible studies, and combined gatherings.

## Prayer Points

- To form a district committee for the next year.
- Next EU committee for 2024–25.
- Leadership Training Camp from April 30 to May 5, 2024.
- Graduates may own the ministry.
- To reach the outreach places, Narsampet and Wardhannapet.
- Reaching unreached colleges in Warangal city.

**- Mathangi Anil, District Incharge**



కథానిక

# అదేంటోగానీ... నేనంతే!

తలుస్తాను... అంతే
పాటించను,, ఆచరించను
అదే నాకలవాటైన పాట
నిందలేస్తాను ఒప్పుకోను ఓ పట్టాన
ఓ మాట అనేస్తాను ముందే అందరినీ
నా ఉక్రోషం ... కోపం... అసూయ ...
ఏదైనా కావచ్చు... అన్నీ కక్కేస్తాను.
ఏమాత్రం సంకోచం లేకుండా.
నేను అన్నది... చేసింది తప్పని
నా అంతరాత్మఘోషించినా
ఏ మాత్రం ఖాతరు చేయక, దాట వేస్తాను.

* * * * * *

ఒక్కసారి ... అన్పిస్తుంది నేను కాస్త మారితే,
నా వైఖరి కొంచెం మార్చుకుంటే
ఎవరికీ ఇబ్బంది అవ్వననీ...
ఈ ఫీలింగ్ ఒక్క క్షణమే.
మళ్ళీ షరా మామూలే!
మనుష్యుల వల్ల కలిగే ఉద్రేకమో
మానసిక మైన ఉక్రోషమో తెలీదు
మళ్ళా మొదటకొస్తాను
మళ్ళీ షరా మామూలే
నేనింతే అనుకుంటాను
ఇలా బాగా నిరాశ పడటమే
నా బతుకు ధ్యేయం అయ్యింది నాకు తెలియ
కుండానే!
తెలిశాక కూడా మారలేనని
మారాలని ఉన్నా వల్లకాదని
అందుకే నోరును నమ్ముకున్న
కొన్ని సార్లు అరుస్తా ... కొన్నిసార్లు మౌనం
పాటిస్తా
కాలికి వేస్తే మెడకేస్తా, మెడకేస్తే కాలికి వేస్తా
కేకలేస్తా... చిందులు తొక్కుతా
అన్ని పరిస్థితుల్లో నన్ను నేను కాపాడుకోవడమే
నా లక్ష్యం
ఇంతకన్నా ఏమి చేస్తా, ఒక్కోసారి
నా ఇష్టం అంచుదాకా నడుస్తా...
మరోసారి నా అయిష్టతను తెలియ జేస్తూ
అక్కడ నుండి పారిపోత
ఇంత కన్న నేనేమి చేయాలి
ఎట్లాగో ఒకలాగా బతికి చావాలి కదా !
నా ప్రేమను నా లోని సున్నితత్వాన్ని
అర్థం చేసుకోని వాళ్ళు...
నా కఠినత్వాన్నే అర్థం చేసుకుంటారు.
నా అభిమానాన్ని, ఆప్యాయతలను
గుర్తించకుండా తుంగలో తొక్కేస్తారు.
అందుకే నోరును నమ్ముకున్నా
కొన్ని సార్లు అరుస్తా... కొన్ని సార్లు మౌనం
పాటిస్తా... కేకలేస్తా.. చిందులు తొక్కుతా
ఇంతకన్నా ఏం చేస్తా... ఎట్లాగో బతికి
చావాలి కదా!
ఇష్టానికి దూరంగా, అయిష్టానికి దగ్గరగా
నన్ను సైకో అనుకున్నా
నన్ను పారాడాక్స్ అనుకున్నా ఫర్లేదు.
నన్ను కాపాడు కోవడమే నా లక్ష్యం
అందుకే నోరును నమ్ముకున్నా...

చదువుతున్న వార పత్రికను మూసేసి ఈ కవిత రాసిన కవి ఎవరో గానీ, నా జీవితాన్ని ఉడికించి, వార్చి, వడబోసిన జీవిత సారము లాగ ఉందని అనుకున్నా. అవును నేను చేసే దేమిటి? ఇదేకదా! ఎన్నో పరిస్థితుల్లో నా నోరునే నమ్ముకున్నా. నన్ను

నేను కాపాడు కోవడమే నా లక్ష్యం. చాలా సార్లు ఇష్టాలకు దూరంగా అయిష్టాలకు దగ్గరగా జీవించా. నా లోని స్ట్రాంగ్ ఫీలింగ్స్ అంటే ప్రేమ, కోపం, ఉద్రేకం వంటి నవరసాలను ఉన్నవి ఉన్నట్లు ప్రదర్శించడానికి పరిస్థితులే లేకపాయె. నాలోని సహజ స్వభావాలకు భిన్నంగా వ్యతిరేక లక్షణాలు ప్రదర్శించే నటుడినయ్యాను. మనసులో ఉన్నది ఒకటైతే, ఏదయితే నాది కాదో దాన్నే ప్రదర్శిస్తున్నాను.

ఎవరితోనైనా పంచుకుంటే పరిష్కారం దొరుకు తుందేమో అని నన్ను ప్రేమించి అభిమానించే అన్నకో, స్నేహితునికో చెప్తే వాళ్ళు నా స్ట్రాంగ్ ఫలింగ్స్ తెచ్చే ప్రాబ్లమ్స్ ను టేకిట్ ఈజీగా తీసుకొని, ఏదీ అంత స్ట్రాంగ్‌గా తీసుకోకు తమ్ముడూ అని ఆ అన్న. అరేమామ! టేకిట్ ఈజీ లైట్ తీసుకో అని స్నేహితుడు. వాళ్ళ ధోరణిలో వేదాంతం వల్లించారు. నన్ను అర్థం చేసుకొని మంచి సలహాలు ఇచ్చే వారే కరువాయె. అనుకుంటూ... ఆలోచించుకుంటూ చేతిలోని వార పత్రికను మూలనున్న టేబుల్ పైకి విసరేశా. నీలాగే నా జీవితము కూడా అవసరం తీరాక తెప్పను తగలేసినట్లుంది అనుకున్నా మూలనున్న వార పత్రికను చూస్తూ.

* * * * * *

ఎక్కడ చదివానో గుర్తు లేదు గానీ, చదివింది మాత్రం గుర్తుంది "వేస్ టు రెడ్యూస్ యువర్ స్ట్రెస్ అండ్ ఎమోషన్స్.

మన స్ట్రెస్ అండ్ ఎమోషన్స్‌ను ఫ్యామిలీ మెంబర్స్ లేదా ఫ్రెండ్స్, లేదా కమ్యూనిటీతో షేర్ చేసుకోమని. మైయిన్ లీ నాకొచ్చే స్ట్రెస్ అండ్ ఎమోషన్స్ వాళ్ళ వల్లనే. కాబట్టి ఈ సూత్రం పని చెయ్యదు.

ఇకపోతే రెండోది ఏదైనా కల్చరల్, స్పిరిచ్యువల్ యాక్టివిటీస్ లలో బిజీగా ఉంటే రిలాక్స్ అవుతామని. నాకు ఉన్న అరకొరా రిలాక్సేషన్ తుడుచు పెట్టుకొనిపొయ్యేది మరింత స్ట్రెస్‌ని ఇచ్చేది ముఖ్యంగా స్పిరిచ్యువల్ యాక్టివిటీసే నాకు. గ్యాదరింగ్స్, చర్చ్, ఫెలోషిప్స్ ఒకటేంటి అన్నీ ప్రాబ్లమే నాకు. ఈ సూత్రం కూడా పనిచేయదు. ఇకపోతే మూడవది ప్రశాంతమైన పచ్చని వాతావరణంలో కాస్త నడుస్తూ ప్రశాంతంగా ఉండమని.

ఈ సూత్రం నాకు కాస్త సబబుగా అన్పించింది. నా మనసును కాస్త ప్రశాంతంగా ఉంచుకోవడానికి ప్రశాంత వాతావరణం ఎక్కడుందా అని అలోచించు కుంటూ అగ్రికల్చర్ యూనివర్సిటీకి వెళ్దామని నిర్ణయించుకొని బైక్ స్టార్ట్ చేసి అక్కడికి వెళ్ళి పోయా ...

అది సాయంత్రం కాబట్టి చెట్ల నుండి మొక్కల నుండి వచ్చే గాలి వల్ల వాతావరణం చల్లగానూ, పరిసరాలు పచ్చగాను కళకళ లాడుతూ కన్పించాయి. నేను చదువుకున్న యూనివర్సిటీ కాబట్టి నా సొంత ఇంటికి వచ్చినట్లు ఫీలింగ్ కలిగింది. అబ్బాయిలు, అమ్మాయిలు చల్లగాలికి కబుర్లు చెప్పుకుంటూ, తుళ్ళుతూ, నవ్వుతూ, సరదాగా తిరుగుతుంటే ఆ దృశ్యం ప్రకృతికి మరింత శోభనిచ్చింది. నా బైక్‌ని ఒక మూలన పార్క్ చేసి నాకెంతో ఇష్టమైన చెట్టు క్రింద ఉన్న అరుగు పైన కూర్చొని నా మొబైల్ చెక్ చేస్తున్నానే గానీ, ఆ పరిసరాలు నన్ను వెనక్కి అంటే గతానికి తీసికెళ్ళాయి. నేను స్టూడెంట్‌గా ఉన్న రోజుల్లో ఎంతో మంది సీనియర్ అన్నల ప్రేమ, బాధ్యత, అభిమానం వల్లనే నేను యేసును స్వంత రక్షకునిగా అంగీకరించాను. నాలాంటి ఎంతో మంది విద్యార్థులకు ప్రభువును పరిచయం చేయాలని, కళాశాల ప్రాంగణాలను ప్రభు వెలుగుతో ప్రభావితం చేయాలని ఈ చెట్టు కింద ఎన్నో సార్లు గుంపుగా, ఒంటరిగా ప్రార్థించా.

అలాగే పని చేశా. తీరా ప్రభువు నా పనికి తగ్గ ఫలితంగా నన్ను ఆశీర్వదించి కుటుంబాన్ని, ఉద్యోగాన్ని ఇస్తే, నా భావోద్రేకాలను ఎవరు పట్టించుకోవట్లేదని, నాలోని సహజత్వాన్ని దాచి వ్యతిరేక లక్షణాలతో జీవిస్తున్నా. అపవాది నన్ను కట్టి పడేయ్యకుండానే, నన్ను నేనే బంధించుకుంటున్న. సులువుగా చిక్కులు పెట్టే పాపాల్లో పడిపోయా. మనస్సు చివుక్కు మంది. నా కోసం ఎదురుచూస్తున్నట్లున్న ప్రభువు కన్నులు, చేతులు గుర్తొచ్చాయి. ఆ చేతుల్లో గాయాలు... కళ్ళల్లో కన్నీరు సిలువ దృశ్యం జ్ఞాపక మొచ్చింది. నిన్ను నా బిడ్డగా చేసుకోవడం కోసం నా రక్తాన్ని చిందించాను, ముఖాన ఊశారు, పిడిగుద్దులు గుద్దారు. నా చొక్కాను చించి గేలి చేశారు, అపసించారు, హింసించారు. నీ మీద ఎనలేని ప్రేమతో అన్నీ భరించాను సంతోషంగా. నీ జీవితాన్ని నా చేతుల్లో పెట్టినట్లే పెట్టి, నీ ఇష్టానుసారంగాన్నే జీవిస్తున్నావు. ఎమోషన్స్ అంటూ నీచుట్టూ ఒక ప్రపంచాన్ని ఏర్పర్చుకొని, ప్రశాంతత లేకుండా నాకు దూరంగా, లోకానికి దగ్గరగా జీవిస్తున్నావని అడుగుతున్నట్లు ఉన్నాయి రక్తముతో తడచిన కన్నులు. ప్రభువా! నన్ను క్షమించు అంటూ ఎంత సేపు ప్రార్థించానో తెలిదు. తేలికపడ్డ మనసుతో, ప్రశాంతమైన వాతావరణాన్ని మనసునిండ నింపుకొని ఇంటిదారి పడ్డా!

– చేగూడి శ్యామలా కృపారావ్,

టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్

ప్రియమైన **యుఇయస్ఐ-టియస్** కుటుంబ సభ్యులకు ప్రభుక్రీస్తు నామంలో శుభములు.

"ఆయన కాలములను సమయములను మార్చువాడైయుండి, రాజులను త్రోసివేయుచు నియమించుచు ఉన్నవాడును, వివేకులకు వివేకమును జ్ఞానులకు జ్ఞానమును అనుగ్రహించువాడునైయున్నాడు. ఆయన మరుగుమాటలను మర్మములను బయలుపరచును, అంధకారములోని సంగతులు ఆయనకు తెలియును; వెలుగుయొక్క నివాసస్థలము ఆయనయొద్దనున్నది. మా పితరుల దేవా, నీవు వివేకమును బలమును నాకనుగ్రహించియున్నావు; మేమడిగిన యీ సంగతి ఇప్పుడు నాకు తెలియజేసియున్నావు గనుక నేను నిన్ను స్తుతించుచు ఘనపరచుచున్నాను; ఏలయనగా రాజుయొక్క సంగతి నీవే మాకు తెలియజేసితివని" దానియేలు మరల చెప్పెను (దానియేలు 2:21-23). ఈ వాక్య భాగములో దానియేలు దేవుని లక్షణాలను వివరిస్తూ స్తుతిస్తున్నాడు. దేవుని లక్షణాలు: కాలములను, సమయములను మార్చువాడు, రాజులను త్రోసివేసేవాడు, నియమించేవాడు, వివేకం ఇచ్చేవాడవు, జ్ఞానం అనుగ్రహించేవాడు. మర్మములను బయలుపర్చేవాడు, అంధకారములోని సంగతులు ఆయనకు తెలుసు. వెలుగు నివాస స్థలము ఆయనవద్ద ఉన్నది. ఈ దేవుడు దానియేలు ప్రార్ధన ఆలకించి కల భావాన్ని తెలియచేసాడు. అదే విషయాన్ని దానియేలు రాజుతో కూడా చెప్పాడు. రాజు అడిగిన ప్రశ్న-నేను చూచిన కలయు దాని భావమును తెలియజెప్పుట నీకు శక్యమా? దానియేలు సమాధానము: అయితే మర్మములను బయలుపరచగల దేవుడొకడు పరలోకమందున్నాడు. దానియేలు ఏమాత్రము తాను ఘనత పొందకుండా దేవుని ఘనపరచాడు. నీ మాటలలో, వాదనలలో, పాటలలో, క్రియలలో దేవుడు ఘనపరచబడుతున్నాడా? దేవుని ఘనతను దొంగిలించకు. జాగ్రత్త సుమా!

దేవుడు మనలను మెండుగా దీవించును గాక.

**స్తుతించండి**

1. 2023-24 ఆర్థిక సంవత్సరంలో స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిన దానిని బట్టి
2. 2023-24 ఆర్థిక సంవత్సరంను రూ. 2.37 లక్షల మిగులుతో ముగించుకొనిన దానిని బట్టి
3. స్టడీ సెంటర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పూర్తి అయిన దానిని బట్టి
4. ఫిబ్రవరి మాసంలో వచ్చిన లోటు రూ. 1.55 లక్షలు తీర్చబడినందుకు
5. 2023-24 ఆర్థిక సంవత్సర ఇంటర్నల్ ఆడిట్ పూర్తి చేసుకోగలిగిన దానిని బట్టి

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
సురేష్ అర్జా

**ప్రార్థించండి**

1. స్టాఫ్ ఉన్నత విద్య అభ్యసించడానికి థియోలాజికల్ ఫండ్ కొరకు
2. 2023-24 ఆర్థిక సంవత్సర ఎక్స్‌టర్నల్ ఆడిట్ కొరకు

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs.11 Lacs. | | | |
|---|---|---|---|
| Mar-24 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| General Contribution | 9,85,979.00 | Field Staff Salary | 5,64,117.27 |
| Deficit (General Contribution) | 69,000.00 | Field Staff Reimbursement (HRA,MA,TA) | 1,61,649.00 |
| Made Account " Zero" | 3,62,902.00 | Office Staff Salaries | 72,483.78 |
| | | Office Staff Reimbursement (HRA,MA,TA) | 26,160.00 |
| | | MUT | 4,000.00 |
| | | UESI | 1,05,526.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| | | Jharkhand State Support | 8,000.00 |
| | | Panjab State Support | 10,000.00 |
| | | Repairs &Maintenance | 24,043.96 |
| | | Gratuity Fund | 19,833.00 |
| | | Subsidy to VV | 10,000.00 |
| | | previous Deficit | 1,55,797.56 |
| | | Staff Welfare | 2,37,270.43 |
| Total | 14,17,881.00 | Total | 14,17,881.00 |
| OTHER FUNDS | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| UESI (Support from EGF's) | 4,06,843.00 | UESI | 4,06,843.00 |

## (According to Gospel of Matthew, NASB...)

### Dear Disciple



1. Be shrewd as serpents and innocent as doves. (10:16)
2. My yoke is easy and my burden is light. (11:30)
3. Who is not with Me is against Me; and who does not gather with Me scatters. (12:30)
4. To you it has been granted to know the mysteries of the Kingdom of heaven. (13:11)
5. Take courage, do not be afraid. (14:27)
6. You feel compassion for the people. (15:32)
7. Blessed are you; I will give you the keys of the Kingdom of heaven. (16:17, 19)
8. Deny yourself not Me;take up your cross and follow Me. (16:24)
9. Do not hinder the children coming to Me. (19:14)
10. With God all impossible things are possible. (19:26)
11. If you left anything for my name sake, will receive many times as much and you will have reward in heaven. (19:29)
12. Do just as Jesus instruct you. (21:6)
13. All things you ask in prayer, believing, you will receive. (21:22)
14. Whoever exalts himself shall be humbled and whoever humbled himself shall be exalted. (23:12)
15. Heaven and earth will pass away, but My words will not pass away. (24:35)
16. Be on the alert; for you do not know the day nor the hour. (25:13)
17. If you are faithful in few things, I will put you incharge of many things. (25:22)
18. Come, who are blessed of My Father, inherit the Kingdom prepared for you from the foundation of the world. (25:34)
19. Keep watching and praying that you may not enter into temptation; the spirit is willing, but the flesh is weak. (26:41)
20. Go therefore and make disciples of all the nations, baptizing them in the name of the Father and the Son and the Holy Spirit. (28:19)

- Triveni Srinu
Ramanthapur Zone, Hyderabad

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI Publication Trust, Telangana Branch
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at SRI RR Offset printers, Azamabad, Hyderabad.
(For Private Circulation) Only)